వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 21, మార్చి 2025 | 16 పేజీలు



## సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి...



16లో.. దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్





గ్యారంటీలకు రేషన్ కార్డు తప్పనిసరి చేసిన యంత్రాంగం

మార్పులు, చేర్పులకు కూడా నోచుకోని వైనం

సంవత్సరాల తరబడి తప్పని ఎదురు చూపులు

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న పేదలు

ప్రభుత్వాలు మారుతున్న మారని తీరు

ఇంత కాలం ఎన్నికల కోడ్ సాకు

పెదోడికి ఎదురు చూపులే శరణ్యం

పేదోడి ఆకలి పట్టని ప్రభుత్వాలు

# కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పుడో!

2 లో..

**హన్మకొండ బ్యూరో, పభాత వార్త :** ప్రభుత్వాలు మారినా కొన్ని కుటుంబాలకు ఇప్పటికీ రేషన్ కార్డు మంజూరు కాలేదు. అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా, ఎంత మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమే. అప్పుడు, ఇప్పుడు అంటూ మాటదాట వేసే ప్రభుత్వాలతో విసిగిపోతున్న సాటి మనిషి గోడు ఇది. రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతోన్న కొన్ని మధ్య తరగతి కుటుంబాల గోస ఇది. కూతుళ్ల పెళ్లి జరిగిందని, ఇంట్లో ఎవరో ఒకరు చనిపోయారని రేషన్ కార్డుల్లో వాళ్ల పేర్లు తొలగించడం సాధారణంగా జరిగే ప్రక్రియే. కానీ వారి తొలగించినంత తొందరగా మళ్లీ కొత్త రేషన్ కార్డుల్లో వారి పేర్లను జోడించే పని కావట్లేదు. తీసేయడానికి క్షణం ఆలోచించని అధికారులు.. పేరు తీసేశాక వారు ఎదుర్కొనే ఇబ్బందుల్ని మాత్రం ఎందుకు గుర్తించట్లేదు..

పాత రేషన్ కార్డుల్లో పేర్లను తొలగించి, కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు ఎలా చేసుకోవాలో చెప్పిన నేతలు.. మరి ఇప్పుడు వారి మంజూరులో ఎందుకింత ఆలస్యం వహిస్తున్నారోనంటూ సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఆధార్ కార్డు ఎంత కీలకమో, రాష్ట్రంలో రేషన్ కార్డుకూ అంతే ప్రాముఖ్యత ఉంటుంది. అంత ప్రాధాన్యతనిచ్చే కార్డును జారీ చేసేందుకు ఎందుకింత ఆలస్యం చేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. ఇక ప్రభుత్వ లెక్కల ప్రకారం, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26న కొన్ని కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కానీ ఆ సంఖ్య దరఖాస్తు చేసుకున్న వాళ్లలో సగం వంతు కూడా కాదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ కోడ్, ఎన్నికలు అంటూ కొన్నాళ్లు చెప్పుకొచ్చారు. సరే.. కాసేపు అదే నిజం అనుకుందాం. ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరిగాయి, మార్చి 3న ఫలితాలొచ్చాయి.

## ఏసీబీ ట్రాప్‌లో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్..



**రూ.20వేలు డిమాండ్.. పట్టుకున్న అధికారులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఏసీబీ ట్రాప్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ పర్వతం రామకృష్ణతోపాటు మరో నిందితుడు ప్రైవేటు సహాయకుడైన ఎదునూరి రమేష్‌ను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా గురువారం పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. 2లో..

## వరంగల్ బల్దియాకు రూ.1071.48 కోట్ల బడ్జెట్ ఆమోదం



2లో..

2025-2026 సంవత్సరానికి రూ.1071.48 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్...

బల్దియా వాస్తవ ఆదాయం 337.38 కోట్లు మాత్రమే.. వివిధ గ్రాంట్ల అంచనా1071 కోట్లు

మొక్కుబడిగా సాగిన బల్దియా బడ్జెట్ సమావేశం.. పద్దులపై చర్చ లేకుండానే ముగిసిన సమావేశం

అంతా అంకెల గారడి ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ , బిజెపి కార్పొరేటర్లు



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 202526 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా..



2లో..

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి..

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హన్మకొండ బ్యూరో, మార్చి 20.ప్రభాత వార్త.

వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పుడో!

మొదటిపేజీ తరువాయి

మరి ఆ తర్వాతేమైంది.. ఇప్పటికి ఎన్నికల కోడ్ ముగిసి 15 రోజుల పైనే కావస్తుంది. ఇప్పటికీ ఏ ఒక్క కుటుంబం కొత్త రేషన్ కార్డు పొందిన పాపాన పోలేదు. అందుకే.. మరి అధికారులకు ఇప్పుడేం అడ్డొస్తుందో అని ప్రజలు నిందించడంలో ఎలాంటి తప్పూ లేదేమో. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం ఈ 8 ఏళ్ల కాలంలో పలుమార్లు పౌర సరఫరాల శాఖ దరఖాస్తులు స్వీకరించినా, ఎలాంటి లాభం లేదు. కొత్తగా పెళ్లయి అత్తారింటికి వెళ్లిన వారి పేర్లను సైతం ఇంకా కార్డుల్లో చేర్చలేదు. అంటే 8 ఏళ్ల కింద పెళ్లి చేసుకున్నా.. ఈ మధ్య కాలంలో పెళ్లి చేసుకున్నా.. అందరిదీ అదే సమస్యన్నమాట. ఇప్పుడు వాళ్ల పిల్లల్ని కూడా కార్డుల్లో చేర్పించే పరిస్థితి వచ్చింది. వారిక్కూడా 6,7 ఏళ్లు వచ్చేసి ఉంటాయి. కానీ వారి పేర్లు ఇప్పటికీ కార్డుల్లో నమోదు కాకపోవడం చాలా సిగ్గుచేటు. ఎన్నికలకు ముందు ఇది చేస్తాం, అది చేస్తాం అని మాటలకు కోటలు కట్టే నేతలు.. ఇప్పుడు మాత్రం మౌనంగా చూస్తూ ఉంటుంటే.. ప్రజలు కోపం వెళ్లగక్కకుండా ఎందుకు ఊరుకుంటారు.. కొత్త కార్డుల జారీ విషయంలో మునుపటి ప్రభుత్వం నిరక్ష్యం చేసింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమకు మేలు చేస్తుందని భావించిన ప్రజలకు మిగిలిందేంటి.. కేవలం వాళ్లు ఇచ్చిన హామీలు, మాటలతోనే కాలం వెల్లదీస్తూ.. తమ ఆశలు ఆవిరిచేస్తోన్న కస్నీళ్ల తప్ప. బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు.

# ఏసీబీ ట్రాప్‌లో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్..

మొదటిపేజీ తరువాయి



ఇంటి రిజిస్ట్రేషన్‌కోసం రూ.20వేలు లంచం డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈమేరకు ఏసీబీ అధికారుల సూచనమేరకు గురువారం ఫిర్యాదు దారునుంచి రూ.20వేలు తీసుకుంటుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కాగా, వీరిని అరెస్టుచేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచినట్లు, కేసు విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే చట్టప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని తెలిపారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి..





మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్కు వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రామారెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌కు ఆర్థికసాయం



కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త

మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారు శ్రీనివాస్ పక్షవాతంతో బాధపడుతుండగా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. అసోసియేషన్ ప్రతినిధులు గురువారం శ్రీనివాస్‌ను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నుండి రూ.25500ను అందజేయగా వరంగల్ చందన్ కలర్‌ల్యాబ్‌కు చెందిన సూరిబాబు 25 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూర్న నగేష్, గౌరవాధ్యక్షుడు అనుమాస కుమార్, కార్యదర్శి చందు దామోదర్, కోశాధికారి బొల్లు సంపత్, రాష్ట్రకమిటీ సభ్యుడు పూజారి యుగేంధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఠాకూర్ అనిల్‌సింగ్, ఎండి రజాక్, రమేష్, రవి, సంతోష్, రహమాన్, సంపత్, అనిల్, కరుణాకర్ పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

కేసముద్రం, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలో ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన ఉన్నత పాఠశాలలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, సిసి కెమెరాల ఏర్పాట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాల గురించి సమీక్షించారు. ఎలాంటి అంతరాయాలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరీక్షల నిర్వహణ తీరును తహసీల్దార్‌తో పాటు విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.



# వరంగల్ బల్దియాకు రూ.1071.48 కోట్ల బడ్జెట్ ఆమోదం



మొదటిపేజీ తరువాయి

రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. ఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డిపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.

### మొక్కుబడిగా బల్దియా బడ్జెట్ సమావేశం

రాష్ట్ర రాజధాని తర్వాత రెండవ రాజధానిగా ఎదుగుతున్న గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం సాదాసీదాగా మొక్కుబడిగా సాగింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన బడ్జెట్ సమావేశం కేవలం ఒక గంట మాత్రమే కొనసాగి ఒంటిగంటకు ముగిసింది. బడ్జెట్ పద్దులపై పెద్దగా చర్చ జరపలేదు. ప్రధాన ప్రతిపక్షాలైన టిఆర్ఎస్ బిజెపిల నుండి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కింది బిజెపి నుండి కార్పొరేటర్ చాడ స్వాతి, బిఆర్ఎస్ నుండి ఇండ్ల నాగేశ్వరరావుకు మాత్రమే అవకాశం ఇచ్చారు. వారికి కూడా బడ్జెట్ పై మాత్రమే ప్రసంగించాలని మేయర్ హుకుం జారీ చేశారు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ అని గత బడ్జెట్ పూర్తిగా అమలు చేయకుండానే కొత్త బడ్జెట్ను ఆమోదించడం ఆమోదయోగ్యం కాదని కనీసం బడ్జెట్ పై చర్చ కు లేకుండానే ఆమోదించడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు.



### నాసిరకం రోడ్లపై ప్ల కార్డులతో బిజెపి నిరసన

స్మార్ట్ సిటీ కింద కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టి నగరంలో బల్దియా ఆధ్వర్యంలో వేస్తున్న అంతర్గత రోడ్లు వారం రోజులకే పగుళ్లు పడుతున్నాయని నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బిజెపి కార్పొరేటర్లు ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు.

### వాస్తవ ఆదాయం కన్నా గ్రాంట్లు, డిపాజిట్ల ఆదాయం పైనే ఆధార పడ్డ బడ్జెట్..

రూ.1071.48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్లో బల్దియా వాస్తవ ఆదాయం 337.38 కోట్లు మాత్రమే మిగతా దాదాపు 700 కోట్లు వివిధ గ్రాంట్లు డిపాజిట్ల రూపంలో ఆదాయం వస్తే తప్ప బడ్జెట్ పూర్తిగా అమలు కాని పరిస్థితి..

బడ్జెట్ పై... రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సర్వతోముఖాభివృద్ధియే ధ్యేయంగా 2025 26 సంవత్సరపు బల్దియా మహా బడ్జెట్ ను 1071.48 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో టెల్ పార్క్ , విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మంజూరైన బడ్జెట్ ను పూర్తిగా వినియోగించుకొని గ్రేటర్ వరంగల్ లోని అన్ని డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు వరంగల్ నగర అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 24 కోట్ల 77 లక్షలు , అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 39 కోట్ల 15 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న 187 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేయడం వల్ల ఈ సంవత్సరం బడ్జెట్ పెంచడంలో అన్నారు. పారిశుధ్య కార్మికులకు ,ఎలక్ట్రికల్ వర్కర్స్ లకు జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాస్ లో అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించుటకు తోడ్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ కుల గణన చేసి అసెంబ్లీలో ఆమోదించినందుకు కౌన్సిల్ పక్షాన మేయర్ వారికి ధన్యవాదాలు తెలిపారు.,, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్కు ధీటుగా అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. అభివృద్ధి లో కార్పొరేషన్కు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. బల్దియాలో అభివృద్ధి జరగాలంటే వివిధ పన్నుల సేకరణ ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలోహన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, డెప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సిద్ధం

**నేటి నుంచి ఏప్రిల్2 వరకు పరీక్షలు**

**కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు**

**మండలంలో 3 పరీక్షా కేంద్రాలు**

**హాజరు కానున్న 550 మంది విద్యార్థులు**

**పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు**

**144 సెక్షన్ అమలు**

*( పరకాల ప్రభాతవార్త)*

పది పరీక్షలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. 2024 25 అకాడమిక్ ఇయర్ కు సంబంధించిన వార్షిక పరీక్షలు ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకు పరీక్షా కేంద్రాలను సైతం సిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరకాల మండలంలో పది పరీక్షలకు 550 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరి కోసం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి రమాదేవి తెలిపారు.

**పక్కాగా ఏర్పాట్లు**

పరీక్ష సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ మిషన్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వకుండా 144 సెక్షన్ అమలు చేయనున్నారు.




# యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల మార్చి 20 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. గురువారం హన్మకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అలాగే బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు పరకాల నియోజకవర్గ యువత తరఫున రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల రూపంలో పథకాలను అందజేస్తున్నామని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో,ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని,ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2న రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లుతెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ఇప్పటి వరకే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తు, ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బైకులుడీ ఇద్దరికీతీవ్ర గాయాలు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రధాన రహదారిపై రెండు బైకులు ఢీకొన్నాయి. స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం



భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల అనిల్ పరకాల వాస్తవ్యుడైన శనిగరం కళ్యాణ్ ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలతో ఢీ కొట్టుకొనడంతో తీవ్ర గాయాలు కాగా అనిల్ స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, కళ్యాణను వరంగల్ ఎంజిఎంకు 108 ద్వారా మెరుగైన చికిత్స కోసం తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

పురుగుల మందు సేవించి ఓ యువకుడు మృతి చెందిన సంఘ టన మండలంలోని పంతిని గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం పంతిని గ్రామానికి చెందిన కుక్కల పూర్ణచందర్(25)ఆటో డ్రైవర్గా పని చేసే వాడు.అతడికి గత ఆరు నెల ల క్రితం ఆక్సిడెంట్ కాగా అతడికి కాలుకి,ఇతర చోట్ల బలమైన గాయాలయ్యాయి.అట్టి విషయంలో పూర్ణచందర్ యాక్సిడెంట్ అయిన ఆటోను రిపేర్ చేయించమని తన తల్లిదండ్రులను అడగగా నీ ఆరోగ్యం కుదుటపడిన తర్వాత రిపేర్ చేపిస్తామని పలుమార్లు చెప్పిన కూ డా వినకుండా తేదీ 16.3.2025 రో జున ఇంట్లో అదే విషయంలో గొడవ జరిగింది.ఇట్టి విషయాన్ని మన సు లో పెట్టుకొని ఊరు పక్కన శివాయం దగ్గర ఎలుకల మందు తాగగా వెంటనే ఎంజిఎం హాస్పిటల్ తరలిం చి అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మృతి చెందాడు.మృతుడి తండ్రి కుక్కల సంపత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బావిలో పడి వృద్ధుడు మృతి

*కేసముద్రం, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఎస్కె బోలేషావలి (55) ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి మృతి చెందాడు. దేవుడి పండుగకని వెల్లిన బోలేషావలి తాగిన మైకంలో రంగాపురం శివారులోని గుగులోతు చంద్రుకు చెందిన వ్యవసాయబావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. బావిలో పడినట్లు గురువారం మధ్యాహ్నం చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారని, మృతుడి కొడుకు సద్దాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుదాఘాతంతో ఒకరి మృతి

*బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఒకరు మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలు కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... ఆలీంపూర్ గ్రామానికిచెందిన జ్యోతి అంజమ్మ(78) ఇంట్లోని వాటర్‌సంపులో మోటారును ఆన్‌చేయగా ప్రమాదవశాత్తు కరెంటు వైరు కాలికి తగలి విద్యుత్‌షాక్‌కు గురికాగా వృద్ధురాలు అంజమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, పెద్దకుమారుడు బైరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ హమీద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటి వద్దకే రాములు వారి తలంబ్రాలు

*మార్చి 20, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను శుభవార్త తెలిపారు. భద్రాచలంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదిన జరగబోవు శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని భద్రాచలం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు, టి.జి.ఎస్.ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తేదీ 20.03.2025 గురువారం రోజున వరంగల్ రీజనల్ మేనేజర్ కార్యాలయము నందు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ స్వామి వారి తలంబ్రాల ఒక్కొక్క ప్యాకెట్ కు అయ్యే ఖర్చు రూ.151/ ఆన్లైన్ బుకింగ్ కొరకై అన్ని బస్టాండ్ లాజిస్టిక్స్ సెంటర్లు మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ల వద్ద గాని బుక్ చేసుకోవచ్చు అని అన్నారు. కావున ప్రజలందరూ స్వామివారి కళ్యాణ తలంబ్రాల కొనుగోలు చేసి తద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అన్నారు. ఇట్టి తలంబ్రాల బుకింగ్ కొరకై భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ల వివరాలు :

| క్ర. స. | డిపో | మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ పేరు | ఫోన్ నెంబర్. |
|---|---|---|---|
| 1 | వరంగల్1 | ఎస్. రామయ్య | 9154298759 |
| 2 | వరంగల్2 | పి. నరేందర్ | 9154298763 |
| 3 | హనుమకొండ | సతీష్ కుమార్ | 9154298761 |
| 4 | జనగామ | కే. అవినాష్ | 9154298762 |
| 5 | పర్కాల్ | వి. శివ కుమార్ | 9154298764 |
| 6 | నర్సంపేట | పి. నరేందర్ | 9154298763 |
| 7 | మహబుబబాబాద్ | ఎస్. వేలాద్రి | 9154298768 |
| 8 | తొర్రూర్ | పి. చైతన్య కుమార్ | 9154298766 |
| 9 | భూపాలపల్లి | వి. శివ కుమార్ | 9154298764 |
| 10 | వరంగల్ రీజియన్ | ఎం. నవత | 9154298758 9398411765 |




## మల్హార్ తహసీల్దార్ కార్యాలయంలో వ్యక్తి అలజడి

### పెట్రోల్ బాటిల్ తో వీరంగం

మల్హార్ రావు, మార్చి 20, ప్రభాతవార్త





మండల కేంద్రమైన తాడిచర్ల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం మండలంలోని వల్లంకుంట గ్రామానికి చెందిన సదరు వ్యక్తి ఏళ్ల తరబడి తన భూమి పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, తనకున్న భూమిని అధికారులు రికార్డుల్లో లేకుండా చేశారనే ఆవేశంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ లోని పెట్రోల్ ను ఆవేశపూరితంగా అధికారులు కూర్చున్న టేబుల్ పై చల్లడం జరిగిందని తెలిపారు. దీంతో ఒక్కసారిగా అవాక్కైనా రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై బయటికి పరుగులు తీశారు. ఇట్టి పూర్తి సంఘటనపై కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆర్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

మల్హార్ రావు, మార్చి 20, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్త రుద్రారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం మరియు పాఠశాల వార్షిక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాల నిర్వహణ మరియు తరగతుల బోధనను చాకచక్యంగా నిర్వహించారు. విద్యార్థులు బోధన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అని శెట్టి శైలజ గారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ప్రతి పనిని బాధ్యతగా తీసుకొని క్రమశిక్షణతో నిర్వహించాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పడం జరిగింది ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యత చాలా చక్కగా నిర్వహించారని విద్యార్థులను అభినందించడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రగిరి శ్యామల మరియు ఉపాధ్యాయులు అరుణ, శ్రీధర్, వెంకట్ రామ్ రెడ్డిలు పాల్గొన్నారు.

## సృతిమించుతున్న ఇసుక లారీల బీభత్సం..!

### ఆందోళన చెందుతున్న గ్రామ ప్రజలు

మహాదేవపూర్, మార్చి 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం పలుగులలో ఇసుక లారీ బీభత్సం సృష్టించింది. నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని అదుపుతప్పిన ఇసుక లారీ లారీ వెనక నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం ధ్వంసం అయింది. ఇలాంటి సందర్భాలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని, బాధితునికి నష్టపరిహారం అందివ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# మహాముత్తారం మండలంలో ఎమ్మార్పీఎస్ సంబరాలు

మహాముత్తారం, మార్చి 20, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో నేడు చట్టం చేయడం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగిందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మారపాక లచ్చయ్య మాదిగ, పుల్యాల రాజయ్య మాదిగ, మండల అధ్యక్షులు పంగ రాజయ్య మాదిగ తెలియజేశారు. ఈ సందర్భంగా వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ..మాదిగల మండే గుండె చప్పుడు గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడని అంతేకాకుండా ఈ ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని



అంకితం చేస్తున్నామని పుల్యాల రాజయ్య మాదిగ తెలిపారు. అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం, రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం, వృద్ధుల వితంతుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగ ఘనత తక్కుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ..ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి స్ఫూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని, ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దక్కుతుందన్నారు. గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా జిల్లాలోని జిల్లా లోని మండల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవాలని పుల్యాల రాజయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మారుపాక లచ్చయ్య మాదిగ,ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు పంగ రాజయ్య మాదిగ, పంగ దేవేందర్ మాదిగ, వాసం పెల్లి మహేష్ మాదిగ, పుల్యాల రాంబాబు మాదిగ, పుల్యాల సంపత్ మాదిగ, ఆత్కూరి పోచయ్య మాదిగ, ఆత్కూరి భాస్కర్ మాదిగ, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకుల విస్తృత ప్రచారం

కాటారం/మహాదేవపూర్, ప్రభాతవార్త




ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ అధ్యాపక బృందంచే మహాదేవపూర్ మరియు కాటారం మండల కేంద్రాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆవరణలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని ప్రచార కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి వివిధ కోర్సుల గురించి ప్రత్యేకతలు మరియు సౌకర్యాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అకాడమిక్ కో ఆర్డినేటర్ వేముల రమేష్, డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్ .పోరిక రాజు, డాక్టర్ టి. రజిత, జి రమేష్, కే మున్నయ్య వంగపల్లి పరశురాములు , సిహెచ్. రాజేందర్, జి. రవీందర్ ,సల్లం రమ్య పాల్గొని ప్రచార కరపత్రాలను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

## నేడు పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన నేడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సీఈవో ఎడ్ల సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇట్టి సమావేశానికి సకాలంలో సంబంధిత డైరెక్టర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు

మహాదేవపూర్, మార్చి 20, ప్రభాతవార్త



మహాదే వపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షకు జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థిని విద్యార్థులు 116 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను వివిధ కారణాలవల్ల ఇద్దరు విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ చంద్ర పలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

### మండల కాంగ్రెస్ నాయకుల సంబరాలు

### మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం

మల్హార్ రావు, మార్చి 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బడిదల రాజయ్య, సొసైటీ చైర్మన్ ఇప్ప ముండయ్య, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్ మాట్లాడుతూ బుధవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఒక చారిత్రాత్మక ఘట్టమని వారు అన్నారు. గతంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కు అనుగుణంగా మాట ఇచ్చిన విధంగా కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జూడో యాత్రలో తెలిపిన విధంగా స్వతంత్రం వచ్చిన ఇన్ని సంవత్సరాలలో ఏ ప్రభుత్వం చేయలేని కుల గణన చేపడతామని సగర్వంగా మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని దానికి అనుగుణంగా అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అసెంబ్లీలో బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముందుండి నడిపిన మన మంథని ముద్దుబిడ్డ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు గారికి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, తాడిచర్ల ప్రధాన సెంటర్లో టపాసులు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సొసైటీ డైరెక్టర్ ఒన్న తిరుపతిరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు ఆకుల శీను, మేనం సతీష్, పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, మేనం శ్రీనివాస్, ఆడవాల మహేష్, బండ విష్ణువర్ధన్ రెడ్డి, ఇందారం రాజసమయ్య తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త సుబేదారి:

భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం కలిసి పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలతో కలిసి పూడికతీత పనుల పురోగతి గురించి సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ శంకర్ లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పూడికతీత గురించిన వివరాలను కలెక్టర్ ఆరా తీశారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. మట్టి తరలించేందుకు చెరువు మార్గంలో వీలైనన్ని అంతర్గత దారులు మరిన్ని ఉండేలా చర్యలు చేపట్టి త్వరగా ఎక్కువ సంఖ్యలో వాహనాల ద్వారా మట్టి తరలింపును చేయించాలన్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్ మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు వెహికల్ పాసులు జారీ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రవేశం, వెలుపలికి వెళ్లే మరో దారిని ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని అన్నారు. రాత్రి వేళలో మట్టిని తరలించేందుకు అదనపు సిబ్బందిని పర్యవేక్షి ంచేందుకు కేటాయించాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పూడికతీత మట్టిని తరలించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారిని ఒక్కరోజు లోనే పూర్తయ్య విధంగా అధికారులను ఆదేశించారు. సిబ్బంది పర్యవేక్షణ కోసం రెండు రోజుల్లో పెద్ద కంటైనర్ ఏర్పాటు తాగునీరు, కుర్చీలు సమకూర్చాలని పేర్కొన్నారు. విడతల వారీగా విధులు నిర్వర్తించేందుకు అక్కడ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్లను ఏర్పాటుచేసి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. రాత్రివేళ విధులు నిర్వర్తించేందుకు అదనపు సిబ్బంది నియమించాలన్నారు. రెండు నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వీలైనన్ని విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపునకు ఒకే వైపు కాకుండా మరో మార్గం ద్వారాతరలించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డును సిద్ధం చేయాలన్నారు. సోమవారం నుండి రాత్రి వేళల్లోనూ మట్టిని తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. టెండర్ దారులు ఎంత త్వరగా మట్టిని తరలిస్తే అంత మంచిదని అన్నారు. అధికారులు, టెండర్ దారులు సమన్వయంతో త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న టెండర్ దారులతో మట్టి తరలింపునకు సంబంధించి కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎంవీఐ వేణుగోపాల్, భద్రకాళి చెరువు పూడికతీత మట్టి టెండర్ దారులు పాల్గొన్నారు.





## గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత..!

### ఇబ్బందుల్లో కార్యదర్శులు

### పెరుగుతున్న అప్పులు

### భారమవుతున్న విధి నిర్వహ

### తలలు పట్టుకుంటున్న గ్రామ కార్యదర్శులు

### చుట్టపు చూపుగా ప్రత్యేకాధికారులు

### దిక్కుతోచని స్థితిలో పంచాయతీల తీరు

( పరకాల ప్రభాత వార్త)

గ్రామ పంచాయతీలలో నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికే చేపట్టిన పనులకు బిల్లులు రాక కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి. కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడా పంచాయతీల్లో చిల్లిగవ్వ లేదు. సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లిన పంచాయతీలకు ఇప్పుడు ఈ ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది. పాలకవర్గాలు లేని పంచాయితీలో బాధ్యతల భారం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ప్రస్తుతం పంచాయతీ పాలనలో తామే కీలకం కావడంతో కార్యదర్శులు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పంచాయతీల్లో పనులకు అవసరమైన నిధులు లేక సొంతంగా ఇంకెంత కాలం ఖర్చులు భరించాలో తెలియక తలపట్టుకుంటున్నారు. ప్రత్యేక ఏర్పాట్లకు నిధులు తప్పనిసరి. ఈ పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు మారడంతో కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో ప్రతి పని ఆర్థికపరమైన అంశమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సకాలంలో నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు. పంచాయతీలలో నిధులు లేక కార్యదర్శులే సంవత్సరం పైగా ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి పంచాయితీ బాధ్యత నిర్వహిస్తూ ఉన్నారు. పంచాయతీల స్థాయిని బట్టి నెలకు రూ.50 వేల నుండి లక్ష రూపాయల నిధులు అవసరం పడుతున్నాయి. గత కొంత కాలంగా ఈ భారం అంతా పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తున్నారు. పంచాయతీ కార్మికులకు కొన్ని నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పని చేయించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం జనవరి నెలాఖరులో పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లివస్తున్నారు. కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి పరిమితం అవుతున్నారు. ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్ తో పాటు పల్లె ప్రకృతి పనులు పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక నిర్వహణ, వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై దృష్టిలో పెట్టుకొని పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త

మార్చి 20 గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. ఈ రోజు రాయపర్తి జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ రవి నానమ్మ



బానోత్ కీ.,శే.,బీకి గారు ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళులర్పించి,అంతిమయాత్రలో పాల్గొన్ని, ప్రగాఢ సానుభూతి తెలీయజేసిన. మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గారుమండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గారీ వెంట.మండల పార్టీ ఉపాధ్యక్షుడు ..భూక్య సమ్మ మండల నాయకులు: వెంకన్న,తాండాల యాకయ్య,భూక్యా రామాదాసు,భాధవత్ సోమన్న,లక్ష్మాణ్,స సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డమీధీ శ్రీకాంత్,భాధవత్ లాక్ పతి,గుగులోత్ రమేష్,లక్ష్మాణ్,గుగులోత్ శెంఖర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చరిత్రత్మక సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ :గుగులోతు రవీందర్ నాయక్

మార్చి 20, ప్రభాతవార్త బాలసముద్రం :

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వరంగల్ జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్ అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపినందుకు గురువారం హనుమకొండలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కల చిత్రపటాలకు క్షీ రాభిషేకం చేశారు. రవీందర్ నాయక్ మాట్లాడుతు సామాజిక న్యాయానికి కుల జనగణ ఎక్స రే లాంటిదని, సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీ ఎన్నికలవేళ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, చేవెళ్లలో ఎస్సీల వర్గీకరణ చేస్తామని ఇచ్చిన



మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సహోస పెత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇది చరిత్రలో నిలిచి పోతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రవీందర్ నాయక్ తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం : ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోళి

ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం మార్చి 20 :

స్థానిక పింగిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు బుధవారం నాడు శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డిచే కెరియర్ గైడెన్స్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగాలు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల నందు ఎలా స్థిరపడాలనే దాని గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని,చదవవలసిన మెటీరియల్ మరియు దాని ఆవశ్యకత గురించి చెప్పడం జరిగింది. కెరియర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ వారు ఇచ్చే అవకాశాన్ని విద్యార్థులందరూ చక్కగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ చైర్మన్ డాక్టర్ బి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగానికి సంబంధించిన కోచింగ్ వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జి అరుణ, కెరియర్ గైడెన్స్ మెంబర్ డాక్టర్ పి అరుణ, డాక్టర్ పి యుగేందర్, డాక్టర్ జి రాజిరెడ్డి,డాక్టర్ రామ్ రెడ్డి, ఇతర ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ కూడా వారి సంస్థ తరఫున ఉచిత మెటీరియల్ అందించడం జరిగింది.



# పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

పటిష్ట బందోబస్తు మధ్యన పదవ తరగతి పరీక్షలు
ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలి
పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ ఆదేశ అనుసారం డి.ఎస్.పి .ఎన్ .రవీందర్ సూచనల మేరకు, పసర సిఐ గద్ద . రవీందర్ ఆధ్వర్యంలో,గోవిందరావుపేట మండలం కేంద్రంలో లోని, పసర పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందనిపసర ఎస్ఐ అచ్చు కమలాకర్ తెలిపారు. శుక్రవారం నుంచి వచ్చే నెల ఏప్రిల్ 04 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పస్రా ఎస్ ఐ . తెలిపినారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దుని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందు పరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పసర ఎస్సై ఏ.కమలాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల్ ఎమ్మార్వో సృజన్ కుమార్,ఎంఈఓ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన సీఎం రేవంత్ రెడ్డికి , మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన
కార్యదర్శి గనపాక సుధాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** అసెంబ్లీ సమావేశంలో గత 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాలకు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 2025 ఎస్సీ వర్గీకరణకు బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గోవిందరావు పేట మండల లోఎస్సీ ముఖ్య నాయకుల సమావేశం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ హాజరై వారు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలకు పైగా ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై అనేక ఎస్సీ ఉద్యమా సంఘాలు ఏర్పడి వివిధ రకాల ఉద్యమాలను చేపట్టి ఎంతో మందివివిధ సందర్భాల్లో గత ప్రభుత్వాలు ఎన్నో మారిన ఎస్సీ కులాలు ఎస్సీ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాలకు ఎవరు కూడా స్పందించలేదని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను ప్రారంభించి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా మంత్రి వర్యులు సీతక్క మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో విజయవంతంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయగా స్పీకర్ పాస్ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉన్న యావత్తు ఎస్సీ ప్రజానీకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంతగానో రుణపడి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే వెనుకడిగేసే ప్రసక్తే లేదు ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎస్సీ వర్గీకరణ కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది.గత బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణలో పది సంవత్సరాలు పరిపాలన చేసి ఎస్సీలను ఎంతగానో మోసం చేసిన చరిత్ర బి ఆర్ఎస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీది కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, టిఆర్ఎస్ నాయకులు ఎస్సీలను మోసం చేస్తూ, వారి ఓట్లు దండుకొని గద్దెనెక్కి అధికారంలోకి వచ్చి, ఎస్సీలను మోసం చేస్తూ వారికి అనేక రకాలుగా అన్యాయం చేశారని, ఉద్యమకాల సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్టమొదటి ముఖ్యమంత్రిని దళితరుని ఎస్సీ వర్గానికి చెందిన నాయకుడినే ముఖ్య మంత్రి చేస్తానని మోసం చేసిన ఘనత బి ఆర్ఎస్ పార్టీదని, మూడెకరాల భూమి ఇస్తానని దళితులకు మోసం చేసినటువంటి ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని,ఇవే కాకుండా అనేక రంగాలలో కూడా దళితులను మోసం చేసినటువంటి ఘనత టిఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది.అధికారం నుంచి గద్దెదించినమీకు బుద్ధి రావడం లేదు ఇకనైనా దళితులను మోసం చేయడం బంధు చేయండి ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ దళితుల పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు న్యాయం జరుగుతుందని మరోసారి రుజువు చేసినటువంటి ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకాలు చేస్తూ జేజేలు కొడుతుంటే మీరు ఓర్చుకోలేకపోతున్నారు మీకు కడుపు మంటగా ఉంది ఇవాళ తెలంగాణ ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు రేవంత్ రెడ్డి వెంట ఉన్నారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ చేపట్టినప్పటి నుండి టిఆర్ఎస్ పార్టీ మీ గుండెల్లో రైలు పరిగెడుతుంది రేపు మీ భవిష్యత్తు ఏంటో మీకే అర్థం కాని పరిస్థితిలో మీరు పడ్డారు.ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మాజీ ఎంపీటీసీ గోపి దాసు ఏడుకొండలు, బుసాపురం మాజీ సర్పంచ్ పాలెం యాదగిరి, బుసాపురం ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు తిప్పారపు రాజబాబు, పస్రా గ్రామం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగ శ్రీను,చల్వాయి గ్రామ కమిటీ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక బత్తిని లుకాస్,ఎస్సీ సెల్ మండల నాయకులు నా ద్దునూరి రతన్, బుర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పొలంబాట నిర్వహించిన విద్యుత్ అధికారులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గురువారంగోవిందరావుపేట మండలంలోని రంగాపూర్ గ్రామం లో ళీళీ4/63 ట్రాన్స్ఫార్మర్ పరిధిలో పొలంబాట నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిఈటి వెంకటేశ్వర్లు భూపాలపల్లి ఏ ఈ దేవ్ సింగ్, లైఅనంతరం ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి డీఈటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,, రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఏమైనా అంతరాయాలు ఉన్నాయా అని అడుగుతూ ట్రాన్స్ఫార్మర్ నందు మరమ్మతులు సొంతంగా చేసుకోవాలి అని, ప్రతి ఒక్క రైతు తన మోటారు కు కెపాసిటర్ బిగించుకోవాలి అని, ఏదైనా సమస్యలు వస్తే విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలి అని, వివిధ సమస్యలపై రైతులతో తోటి ముచ్చటించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో, లైఫ్ ఇన్స్పెక్టర్ సమిరెడ్డి, ఎం వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ రంజిత్, జూనియర్ లైన్మెన్ నవీను, వేణు, రైతులు తలశిల గోపి, వెంకటేశ్వర్లు, నరహరి, నాగార్జున, సాంబయ్య,ట్రాన్స్ఫార్మర్ పరిధిలో ఉన్న రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు నివారించడమె లక్ష్యంగా పోలీసుల,సేవలు

ప్రదాన రహదారి పై వాహనాల తనిఖీ
తాగివాహనాలు నడపవద్దని సూచన



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి20)**ప్రమాదాల నివారనె లక్షంగా పోలీసులు సేవలు అందిస్తున్నారు. తాడ్వాయి నుంచి ప్రదాన రహదారిపై ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అద్వర్యం లో పోలీసులు పస్రాదాక, పస్రా సి ఐ రవీందస్ అద్వర్యంలో పోలీసులు వాహనాల తనీఖీచేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.మద్యం సేవించి వాహనాలు సేవించడం మూలంగా ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. మద్యంసేవించి వాహనాలు నడిపితె కఠినచర్యలు ఉంటాయన్నారు. ఇతరులను ఇబ్బంది కలిగిస్తె చట్టపరమైన చర్యలకు బాద్యులు అవుతారన్నారు.




## బెట్టింగ్ నిర్మూలనకు కృషి చేయాలి

: అక్కినపల్లి సురేష్



**మంగపేట మార్చి 20, ప్రభాతవార్త** మరో రెండు రోజుల్లో ఐపీఎల్ ప్రారంభ మవుతున్న నేపథ్యంలో యువత క్రికెట్ క్రీడపై ఉన్న మోజుతో భారీ ఎత్తున బెట్టింగ్ పాల్పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు బెట్టింగ్ నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల నాయకుడు అక్కిన పెల్లి సురేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అప్పుల ఊబిలో కి దించి జీవితాలను తుద ముట్టించే బెట్టింగ్ కు బెట్టింగ్ ఆప్ లకు యువత దూరంగా ఉండాలని సురేష్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఎంతోమంది యువకులు బెట్టింగ్ మత్తులో లక్షల రూపాయలను పోగొట్టుకొని తుదకు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఉదంతాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు ఆవేదన మిగిల్చే పనులకు యువత దూరంగా ఉండి బెట్టింగ్ భూతాన్ని తరమడంలో భాగస్వామ్యం వహించాలని అన్నారు. చట్ట వ్యతిరేకమైన బెట్టింగ్ ను నిర్వహించి జీవితాలతో చెలగాటమాడే వారి సమాచారాన్ని పోలీసులకు తెలపాలని కోరాడు.

## నేటి నుంచి పది పరీక్షలు

తాడ్వాయి మండలంలో రెండుకేంద్రాలు,
పకడ్బందీగ ఏర్పాట్లు పూర్తి విద్యార్థులకు లోటు లేకుండా చూడాలి,
కేంద్రం నిర్వహకుల బాద్యత

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి20)** నేటినుంచి పదపరీక్షలు తాడ్వాయిలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందిరనగర్ లో ఒకటి మేడారంలో మరొకటి ఈరెండు కేంద్రాలను తహశీల్దార్ సురేష్ బాబు సందర్సించి తనిఖీచేశారు. పరీక్షారాసేందుకు హజరయ్యె విద్యార్థులు ముందుగానె వచ్చి తమ హాల్ టికెట్ నంబర్లను చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పిండం ఉపాద్యాయుల బాద్యతని నారు. ఏలోటు రాకుండా చూడాలె!!పదిపరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఏలోటులేకుండా చూడటం కేంద్రంనిర్వహకుల బాద్యతని ఎం ఈ ఓ రేగ కేశవరావు అన్నారు .ఇందిరానగర్ లొ ఏర్పాటుచేసిన పది పరీక్షా కేంద్రాన్ని సందర్సించి పరశీలించారు. ఏర్పాట్లు సజావుగ ఉండాలన్నారు. విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడకలని చెప్పారు. ఏమైన సమస్యలు వస్తె తమదృస్టికి తేవాలని తెలిపారు. కేంద్రాలనిర్వహకులు వెంట ఉన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది..

బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గురువారం పస్రా గ్రామానికి చెందిన కామ్రేడ్ అంబాల పోషాలు గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నర్సింహా నాయక్ నేతృత్వములో మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు తో కలిసి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించి కుమారులును,కుటుంబ సభ్యులకు ఓదార్చి పార్టీ పరంగా అండగా వారి కుటుంబానికి ఉంటామని హామీ ఇచ్చినారు.అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు వర్ధం చందర్ రాజు తల్లి దశ దిన కర్మ కు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించినారు.పార్టీ కార్యకర్తల్ల వెంకటేశ్వర్లు అనారోగ్యం తో బాధ పడుచుండగా వారికీ దైర్యం చెప్పి కుటుంబానికి అండగా ఉంటామని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్ పర్సన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరి బాబు,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు లకావత్ నర్సింహా నాయక్, జిల్లా నాయకులు ప్రదీప్ రావు,వెలిశాల స్వరూప,చందులల్, అజమెరా సురేష్, జి సాంబయ్య, చుక్క గట్టయ్య, మురళి, కొండా రమేష్, వెంకన్న, జి ఎలెందర్, పక్రుద్దీన్, బోధ కనకయ్య, పురుషోత్తం చారి,మంత్య, సారయ్య, హరి సింగ్,హనుమంత్, కొమురయ్య, రుద్రబోయిన మల్లేష్, బిక్కు, మోహన్,హరిబాబు,గూడూరి శ్రీనివాస్ రావు,బైకని ఓదెలు,బి సంజీవ,కృష్ణ రెడ్డి,వాసం శివాజీ గాంధీ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# పదోవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాదించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మరిపెడ,మార్చి20,ప్రభాతవార్త: రాబోయే పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాదించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కేజీబివి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలో కిచెన్‌షెడ్డు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిటి హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సబ్ సెంటర్ల వారిగా తగిన మందులు, ఓఆర్ఎస్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట వైద్య సిబ్బంది, పాఠశాల అద్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అధ్యాపకుల విస్తృత ప్రచారం

నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్)లో చేరాలని ప్రిన్సిపల్ మల్లం నవీన్‌తో పాటు అధ్యాపకులు వివిధ ఇంటర్ పరీక్షా కేంద్రాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇందులో భాగంగా గురువారం గీసుగొండ, గూడూరు, నర్సంపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల పరీక్ష కేంద్రాలలో ద్వితీయ సంవత్సరం పరీక్ష రాసున్న విద్యార్థులకు కరపత్రాలను పంపిణి చేస్తూ వాల్ పోస్టర్స్, బ్యానర్ల ద్వారా ప్రచారం చేశారు. ఈ





సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ అందరం రోజు ప్రతి పరీక్షాకేంద్రానికి వెళ్లి విద్యార్థులకు కళాశాల మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.బైరి సత్యనారాయణ, కందాల సత్యనారాయణ, అడ్మిషన్ ఇన్‌ఛార్జ్ సోమయ్య, భద్రు, పూర్ణాచందర్, రుద్రాణి, కమలాకర్, రాంబాబు, రహీముద్దీన్, మాధవి, గ్లోరీ, దేవేందర్, భార్గవి, లక్ష్మి, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నెక్కొండ, మార్చి 20, ప్రభాతవార్త



నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ముగ్గులు పోసినారు. ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లులేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు బీసీ ఇతర సామాజిక వర్గాలకు 5లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బక్కి అశోక్, హరిప్రసాద్, సుధాకర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బండి శివకుమార్, సుబ్బారెడ్డి, చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, ప్రశాంత్, సాయికృష్ణ, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**- క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు కార్యాచరణ**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖల డీఈలు, ఈఈలు, ఏఈలతో వడ దెబ్బ, తాగునీరు, సాగునీరు, ఉపాధి హామీ పనులు, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎండలు మొదలైన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనే అంశంపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా, మండల స్థాయిలోని ప్రతి కార్యాలయంలో, బస్ స్టాండ్ ల వద్ద, రైల్వే స్టేషన్ పరిధిలో, ఇలా అధిక రద్దీ ఉండే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించాలని, జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు ఉదయం 11 గంటల వరకు పూర్తి కావాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీకి వంద ఓఆర్ఎస్ ప్యాకెట్ లను పంపించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, థర్మోమీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్స్, బీపీ ఆపరేటర్స్, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నారులు, గర్భిణీల దృష్ట్యా ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.

**- పరిశుభ్రత పాటించాలి..:**

ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే చలివేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలని, తాగునీరు, గ్లాసులు, కుండలు, వాటిపై ప్లేట్ లు ఉండాలని, అవన్నీ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంత మాత్రం కూడా నిర్లక్ష్యం తగదని కలెక్టర్ పేర్కొన్నారు.

**- సాగునీటికి సరిపడా నీటిని అందించాలి..:**

జిల్లాలో ఎక్కడా కూడా నీటి మళ్లింపు లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగుకు నీటిని అందించాలన్నారు. మండల స్థాయిలో సమావేశాలను నిర్వహించి, సాగునీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోజూ వారీగా నివేదికను సమర్పించాలన్నారు.

**-ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి..:**

తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు వారి పరిధిలో గల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను సజావుగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గల ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా ఈ ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లించవచ్చున్నారు.

**- ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ విధానాన్ని సత్వరమే పూర్తిచేయాలి..:**

మొదటి విడతలో మండలానికి ఒక గ్రామం చొప్పున మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకు మార్కింగ్ ఇచ్చిన వాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు.

**- నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి..:**

వేసవి కాలం దృష్ట్యా రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి, ప్రతి రోజూ ధృవీకరణ నివేదికను ఇవ్వాలని, తాగునీటికి సంబంధించిన ఏడు రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**- ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..:**

ఏప్రిల్ 1 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుందని, వంద రోజుల పని దినాలను కూలీలకు ఖచ్చితంగా కల్పించాలని, ఈ నెల చివరి లోగా ఉపాధి హామీ కింద పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ప్రథమంగా ఉపాధి హామీ కింద సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**- వంద శాతం పన్నులు వసూలు చేయాలి..:**

జిల్లాలో 97 శాతం పన్నులు వసూలైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పన్ను వసూళ్లలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ నెల 30 వరకు 100శాతం వసూళ్ల పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. దుకాణాలు, హోటళ్ళు, రెస్టారెంట్ ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు చేపట్టి దుకాణాలను మూసివేయాలని పేర్కొన్నారు. సంబంధిత పన్ను వివరాలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలని సూచించారు.

అంతకుముందు హీట్ స్ట్రోక్ పై తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే హీట్ స్ట్రోక్ కు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిపివో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఏసిపిలు భీం శర్మ, నర్సయ్య, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత వివిధ శాఖల అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో భాగం గా ఎస్ టి పిల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించండి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేక.**

**సమ్మర్ లో నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**

**వేసవిలోగా భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలి.**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శాసనసభ్యులు**

**కె ఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, కూడా**

**చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ**

**వాఖేడే లతో కలిసి సమీక్షించిన మంత్రి.**

**పి పి టి ద్వారా యు జి డి పురోగతిని వివరించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ లో భాగంగా ఎస్ టి పి ల ఏర్పాటుకు తక్షణమే స్థలం కేటాయించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం జి డబ్ల్యు ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ డిపిఆర్ పురోగతి, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా మంచినీటి సరఫరా, భద్రకాళి చెరువు పూడితికతీత తదితర అంశాలపై అధికారులతో మంత్రి శ్రీమతి కొండ సురేఖ సమీక్షి ంచి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజల చిరకాల వాంఛ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యటన సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ గత నవంబర్ మాసంలో 4,500 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. త్వరితగతిన డి పి ఆర్ సర్వే , డిజైనింగ్ తదితర అనుమతులు పనులను పూర్తి చేసి పనులను ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ లోని 66 డివిజన్లో 11 జోన్లుగా విభజించి సీవీరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు గాను 9 ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సర్వే పూర్తి చేశామని, మిగిలిన నాలుగు ప్రాంతాల్లో భూమి కేటాయించిన వెంటనే సర్వే పూర్తి చేసి డి పి ఆర్ సమర్పిస్తామని కన్సల్టెన్సీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బిల్డ్ కాన్ ప్రైవేట్ సంస్థ ప్రతినిధి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎస్ టి పి లో ఏర్పాటు తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సర్వే వేగవంతంగా కొనసాగుతుందని, పరుమార్లు సమీక్షలు, స్థాయిలో పరిశీలనలు కూడా చేయడం జరిగిందని, 9 జోన్లలో సర్వే పూర్తయి డిపిఆర్ లు సిద్ధం చేసారని, మిగిలిన నాలుగు జోన్లలో ఎస్ టి పి ల సర్వే కొరకురెవెన్యూ అధికారుల సహకారంతో భూమిని కేటాయించి సర్వే పూర్తి చేయిస్తామనిఅశ్విని తానాజీ వాఖడే అన్నారు. యు ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ తో చర్చించి జి డి ల డిజైన్ కూడా ఫైనలైజ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. వరంగల్ మహానగరంలోని 2025 జనాభా ధమాంష ప్రకారం ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా పై మంత్రి సమీక్షి స్తూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగర ప్రజలకు ప్రతిరోజు నీరందేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంకర్లకు అదనంగా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. చేతి పంపులు, బోర్ వెల్స్, రిపేర్లు ఫ్లషింగ్లు చేయాలని మంత్రి సూచించారు శానిటేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ శాఖలు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి కోరారు. ఏదైనా కారణం వల్ల మంచినీటి సరఫరా జరగకుంటే వెంటనే ఆ ప్రాంత ప్రజలకు తెలియజేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మహానగరం వ్యాప్తంగా ప్రతిరోజు 205 ఎమ్మెల్యే ఎల్ డి నీటి సరఫరా ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ద్వారా నగరంలోని నగ నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సమ్మర్ ఆక్షన్ ప్లాన్, అన్నువల్ మెయిన్టెనెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజ్ లు, అరికట్టడంతో పాటు సక్రమంగా నీరు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలోని 85!! ప్రాంతాలకు ప్రతిరోజు, 15!! ప్రాంతాలకు దినం తప్పి దినం మంచినీరు అందిస్తున్నామన్నారు. వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారిని మండల ప్రత్యేక అధికారిగా నియమించి వరంగల్ , హన్మకొండ నగరాల తో పాటుగా జిల్లాలవ్యాప్తంగా మంచినీటి ఎద్దడి జరగకుండా అధికారులతో న సమీక్షి ంచి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ వరంగల్ మహానగరంలోని విలీన గ్రామాలలోని పలు డివిజన్లో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫిర్యాదులు ప్రజలనుంది అందుతున్నాయని వాటికి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ క్రమం తప్పకుండా మంచినీరు అందెలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు పూడికతీత పురోగతిని మంత్రి శ్రీమతి కొండ సురేఖ సమీక్షి ంచారు. పూడికతీత పనులలో వేగం పెంచి వర్షాకాలం ప్రారంభం కాకముందు లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువులో 5 బ్లాక్లుగా విభజించి మూడు బ్లాకులలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, రెండు బ్లాక్లలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి బల్దియా, ఇంజనీరింగ్, కూడా, ఇరిగేషన్ రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






## మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన కొండ సురేక

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముసలమ్మ కుంట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడిపండ్ల మార్కెట్ ను



గురువారం నాడు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని మామిడి రైతులు సకాలంలో మార్కెట్ కు తమ మామిడి కాయలను తీసుకువచ్చి సరైన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్, డిడి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మీ ్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మర్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా నియమించబడిన సన్ ప్రీత్ సింగ్ ను గురువారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారులు జయంతి తో పాటు సఖి సెంటర్ కౌన్సిలర్, కోఆర్డినేటర్ హైమావతి, కళ్యాణి వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకం కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీఠ

**దేశాయిపేటలో ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ప్రారంభం**

**9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల**

**73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ అందజేత...**

**వరంగల్, ఖిలా వరంగల్ మండలాల కళ్యాణ లక్ష్మి షాదీ**

**ముబారక్ చెక్కుల పంపిణీ...**

**ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కింది.**

**6 వేల కోట్లతో ఐదు లక్షల మంది యువత ఉపాధికి**

**చేయూరాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి**

**శ్రీమతి కొండ సురేఖ**

*వరంగల్ కలెక్టరేట్ 20 మార్చి ప్రభాతవార్త:*

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి దేశాయిపేటలో దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను గురువారం మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోభివృద్ధికి మహిళా శక్తి కార్యక్రమాలతో పాటు అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు స్వ శక్తిగా ఎదగాలని మహిళలకు 33!! రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెంచవచ్చునని ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో మహిళలకు 40!! కేటాయింపులు చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మహిళలకు ఇప్పటికే ఫ్రీ బస్సు సౌకర్యం 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500 లకే సిలెండర్ అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల నిర్వహణను సోలార్ యూనిట్ ల కేటాయింపు మహిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని దేశం లోనే తొలిసారిగా కుల గణనను శాస్త్రీయ బద్ధంగా నిర్వహించడం జరిగిందని ఎస్సీ వర్గీకరణ చేయడం గొప్ప విషయం అని యువతకు చేయూతను అందించడానికి 6 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు 4 లక్షల చొప్పున అందజేసి స్వయం ఉపాధికి కృషి చేస్తున్నామని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణను అందజేసి ఉపాధి అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ... మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణను అందించడానికి మగ్గం వర్క్ బ్యూటీషియన్ టైలరింగ్ కోర్సులలో పాటు నర్సింగ్ యందు శిక్షణను అందజేయడానికి మంత్రి ప్రత్యేక చూపారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందులో మహిళ శక్తి ద్వారా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని మహిళల స్వయం ఉపాధి కోసం పెట్రోల్ పంపుల నిర్వహణతో పాటు ఎంటర్ ప్రినర్లులుగా ఎదగడానికి మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. వర్ధన్న పేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ... మహిళలు ఆర్థికం గా ఎదగడానికి ప్రభుత్వ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నతంగా ఎదుగుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నర్సింగ్ యందు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఖిలా వరంగల్ మండలంకు చెందిన 83 మందికి షాదీ ముబారక్ 140 మందికి కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను వరంగల్ మండలం కు చెందిన 101 మందికి షాదీ ముబారక్ 163 మందికి కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను మొత్తంగా రూ. 4 కోట్ల 87 లక్షల 56 వేల 492 చెక్కులను మంత్రి అందజేశారు. వరంగల్ జిల్లా కు చెందిన 9462 స్వయం సహాయక బృందాలకు 20 కోట్ల 84 లక్షల 73 వేల బ్యాంక్ లింకేజీ చెక్ ను మంత్రి స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, పోశాల పద్మ, భోగి సువర్ణ, చితాకుల అనిల్, బస్వరాజు కుమార స్వామి, బైరబోయిన ఉమ, డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తహసీల్దార్లు ఇక్బాల్ నాగేశ్వర్ రావు అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక దేవి డిపిఎం భవాని ఎస్వీఈపి సీఆర్పీలు మహబూబా, సునీత, లీలారాణి జిల్లాలోని వర్ధన్నపేట రాయపర్తి పర్వతగిరి గీసుకొండ నర్సంపేట మొదలగు మండలాల మండల సమైక్య ప్రతినిధులు సెర్ప్ సిబ్బంది స్వయం సహాయక బృందాల లీడర్లు మహిళలు పాల్గొన్నారు.

జనగామ వార్త



# బూత్ లెవల్ ఏజెంట్‌లను నియమించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్‌ల్లో తమ ఏజెంట్స్‌లను నియమించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 పైన గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ865 పోలింగ్ కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీ కి చెందిన బూత్ లెవల్ అధికారిని నియమించాలన్నారు. జనవరి 6న



ఓటరు జాబితాని అన్ని పోలింగ్ స్టేషన్ లలో అందుబాటులో పెట్టడం జరిగిందని... నవంబర్ 29 తరువాత నుండి ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కోసం అలాగే ఓటరు లిస్ట్‌లో మార్పులు, చేర్పులకోసం 3నియోజకవర్గాల నుండి 13104 దరఖాస్తు లు వచ్చాయాన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఓటరుకి ఆధార్ కార్డు అనుసంధానం చేసే ప్రక్రియ ను జిల్లాలో ఈరోజు నుండి మొదలుపెట్టామన్నారు కలెక్టరేట్ ఏవో మన్సుర్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండట్ శ్రీకాంత్, పాల్గొన్నారు

## గార్లమండలానికి రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలి

*గార్ల, మార్చి20 ప్రభాతవార్త:*



ఏజన్సి మండలమైన గార్లకు రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని, ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున తహశీల్దార్ మొక్కుబడిగా రాకపోకలతో మండల ప్రజలు సమస్యలు పరిష్కారం కాక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సిపిఐఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి రైతులతో కలిసి కోరారు. మండల పరిధి సత్యనారాయణపురం, కన్నాయిగూడెం గ్రామ రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమగ్ర భూప్రక్షాళనలో ఏజన్సి గిరిజనులకు, గిరిజనేతరులకు పూరుశాతం పట్టాలు మంజూరుకాక రైతుబంధు, రైతుభీమా పథకాలు అందక రైతులు అవస్థలు పడుతున్నారని, భూముల పట్టాలకు సంబందించి ఆన్‌లైన్ సర్వేలు, కోర్టుకేసులకు సంబందించి, కల్యాణలక్ష్మీ, సాదిముభారక్, విద్యార్థుల సర్టిఫికేట్ల జారి సంబందిత సమస్యల రెగ్యులర్ తహశీల్దార్ లేక ఎందరో అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించి మండల ప్రజల సమస్యలను తీర్చాలని వారు వినతిలో కోరినట్లు పెర్కోన్నారు.

## ఠానానాయక్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గార్ల, మార్చి20 ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, భూస్వాములు, పెత్తందార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన ఠానునాయక్ ఆశయాలను సూప్రిగా తీసుకొని ముందుకు పోవాలని గిరిజన సంఘం జిల్లాప్రధాన కార్దయిర్శ భూక్య హరినాయక్ అన్నారు. 76వవర్థంతి సందర్భంగా మండల పరిధి శేరిపురం, మర్రిగూడెం గ్రామాలలో వర్థంతి వేడుకలలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నైజాంసర్కారుకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గిరిజన బిడ్డ ఠానునాయక్ అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజనుల హక్కుల కోసం, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పకొట్టేందుకు పోరాటాలకు సిద్దంగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన సంఘం నాయకులు భూక్య ఫూల్‌సింగ్‌నాయక్, శంకర్‌నాయక్, బుజ్జి, లక్ష్మీ, ద్వాలీ, తదితరులున్నారు.

## నిరుద్యోగ యువతకు ఒక వరం రాజీవ యువ వికాస పథకం

*నరసింహులు పేట,ప్రభాతవార్త*



నిరుద్యోగ యువతకు ఒక వరం రాజీవ యువ వికాస పథకం అని కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ అన్నారు గురువారం మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటు అమలే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని యువ వికాస్ పథకం ప్రారంభించడం జరిగిందని దీన్ని యువకులు వినియోగించుకోవాలని అని అన్నారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకోవాలిడి ఈ మధుసూదన్

*నర్సింహులపేట,నప్రభాతవార్త*



విద్యుత్ అంతరాయం కలగకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని పెద్దనాగరం విద్యుత్ స్టేషన్ ను పరిశీలించి అనంతరం విద్యుత్ సిబ్బందికి పనిముట్లను ఎర్త్ డిశ్చార్జ్ రాడ్లను అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది కరెంటు అంతరాయం కలుగుతాయి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు ఏఈ పాండు నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకేరువాగులో ఇసుక లభ్యతలను పరిశీలన

*నరసింహులు పేట,ప్రభాతవార్త*

మండలంలోని ఆకేరు వాగు ప్రాంతమైన కొమ్ములవంచ జయపురం కౌసల్య దేవి పల్లి రామన్నగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మైనింగ్ రెవెన్యూ గ్రౌండ్ వాటర్ అధికారుల సమక్షంలో ఇసుక లభ్యతను పరిశీలించారు ఈ కార్యక్రమంలో అధికారులు వెంకటరమణ సురేష్ రాజకుమార్ తాసిల్దార్ నాగరాజు ఆర్ఐ అఖిల్ సర్వే నిత్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

**మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

*దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపిన సందర్భంగా మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రెల్ల బాబు, నాయకులు చెన్నూరు కిరణ్‌రెడ్డి, ఒలిగే నరసింగరావు, సాంబయ్య, పెండ్యాల సాంబయ్య, గంజనాయక్, ఇంగె రామారావు, కొత్తకొండ రవివర్మ, డ్యాగం శివాజీ, వెండి సక్కుభాయ్, భరత్‌రెడ్డి, కొలిపాక భిక్షపతి, బండారి ప్రకాష్, కూరతోట సురేష్, ఇజ్జగిరి నరేష్, కుమారస్వామి, శోభన్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

*గార్ల, మార్చి20 ప్రభాతవార్త:*

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతిఒక్కరు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లావైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి.రమేష్ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని మేజర్‌గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా ఆరోగ్య శిభిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యులతో కలిసి ఆరోగ్య శిభిరాన్ని ప్రారంభించారు. నిర్వహించే ఉచితవైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిక్షించుకోవాలని సూచించారు. పెరుగుతున్న ఎండల తీవ్రతలకు జాగ్రత్తలు వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




వైద్యశిభిరంలో 184మంది సద్వినియోగం చేసుకొని సాధారణ పరీక్షలతో పాటు బిపి, షుగర్, చెవి, ముక్కు,గొంతు, స్త్రీల వైద్యనిపుణులచే మహిళల పరిక్షించుకోవడం జరిగిందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ తెలిపారు. దగ్గుతో బాధపడుతున్న వారికి క్షయవ్యాధికి సంబందించి తెమడ పరిక్ష చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు ఆరోగ్యకరమని, సురక్షితమని, గర్భిణి స్త్రీలు వేసవిలో ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ అవినాష్, డాక్టర్ శ్రీలక్ష్మీ, డాక్టర్ శివ, డాక్టర్ అరుణ్, సిహెచ్ సక్కుబాయి,జయరాం ఎస్‌టిఎస్, హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు నందిని, అనిత, సుమతి, రజిత, నవ్య, ఏఎన్‌ఎంలు పార్వతి, లలితరెడ్డి, పద్మ, జయ, సుకన్య, స్వప్న, ఆశావర్కర్లు, లాబ్‌టెక్నిషియన్‌లు, ఫార్మసిస్ట్‌లు, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సంపూర్ణ సురక్ష కేంద్రం అవుట్‌రీచ్ మానస, ఆశావర్కర్లు, గ్రామప్రజలు, తదితరులున్నారు.




# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

**-వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన భూపోరాట కమిటి సభ్యులు**

**-స్పందించిన ఆర్డీవో ఉమారాణి**

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*

పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల 121వ సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని వెంటనే ఆపాలని భూపోరాట కమిటి కన్వీనర్ మంద ప్రకాష్ ఆధ్వర్యంలో పదిమంది దళితులు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల(బొందబడి) వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్‌ద రోడ్డులో గల సర్వే నెంబర్ 121లో 4.6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 2010 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు నాటారు. ఇట్టి భూమిని దళితులకు పట్టాలు ఇవ్వాలని పక్కనే ఉన్న దళిత నాయకులు ఆందోళన చేసి జైలు పాలు కూడా అయ్యారు. ఇట్టి భూమిపై పలువురు రియల్టర్లు పన్ను వేసి అక్రమణలకు పాల్పడుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇదే తరుణంలో 11 గుంటల భూమిని ఓ వ్యక్తి లీజుకు తీసుకొని కొన్ని సంవత్సరాలు పెట్రోల్ పంప్ నిర్వహించాడు. బంక్ నడువక పోవడంతో ఆ వ్యక్తి అట్టి భూమిని వదులుకున్నాడు. ఇటీవల కాలంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి అట్టి భూమిని కొనుగోలు చేశానంటూ ఓ అధికార పార్టీ నాయకుడి అండదండలతో ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఇది ప్రభుత్వ భూమే అయినందున ఆ ఇంటి నిర్మాణాన్ని ఆపాలని భూపోరాట కమిటి కన్వీనర్ మంద ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా స్పందించిన తహసీల్దార్ సర్వే చేసి ఇట్టి భూమి ప్రభుత్వానికి చెందినదని ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరించారు. అయినప్పటికి అట్టి ఉద్యోగి రాజకీయ పార్టీ నాయకుడి అండదండలతో రాత్రివేళల్లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. ఇట్టి విషయమై భూపోరట కమిటి సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం పది మంది దళితులు పెట్రోల్ బాటిల్లతో ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి అక్రమ నిర్మాణాన్ని ఆపాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, స్థానిక ఎసిపి కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బందితో ఓవర్ హెడ్ ట్యాంక్ వద్దకు పోయి అట్టి భూమిలో అక్రమ నిర్మాణాన్ని నిలిపి వేసి దళితులకు పట్టాలు ఇస్తామని హామిలివ్వడంతో శాంతించిన ఆందోళన కారులు ట్యాంక్‌పై నుండి క్రిందికి దిగారు. అధికారులు సత్వరమే స్పందించడంతో సమస్య సర్దు మనగడంతో పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన గోనెల రవీందర్ ముదిరాజ్ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికల్లో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడుగా గెలుపొం దారు. ఈ సందర్భంగా మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నర్సంపేటలో గోనెల రవీందర్ ముదిరాజ్ నివాసానికి వెళ్లి మెపా ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీత గోనెల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ ఎన్నో ఒడిదుడుకులను, ఆటుపోట్లను, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని బరిలో నిలియి గెలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సన్మానం చేసిన మెపా రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ధోని చేరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై సీపీఎం సర్వే

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపూ 3వ రోజు నిర్వహించడం జరిగింది. సర్వే కార్యక్రమంలో అనేక సమస్యలను ప్రజలు సీపీఎం పార్టీ నాయకుల దృష్టికి తీసుకరావడం జరిగింది. అందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికై ప్రభుత్వం ఇస్తానన్న 5లక్షలని వెంటనే మంజూరు చేయాలని నూతన రేషన్‌కార్డులు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని పెంచి ఇస్తామన్న పింఛన్లను ప్రభుత్వం అమలు చేయట్లేదని రోడ్లు డ్రైనేజీ సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు దార మహేందర్, ఐటపాముల వెంకన్న, ఉదయగిరి సరిత, కానుగంటి మల్లేష్, పస్తం ఎల్లయ్య, అలవాల బాబు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**-పరీక్షా కేంద్రాలు సర్వం సిద్ధం... మండల విద్యాధికారి అనురాధ..**

**-పరీక్షా కేంద్రాల వద్ద 144, 163 బిఎస్ఎస్ఎస్**

**-ఎస్ఐ వి.గోవర్ధన్**

*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*




నేటి నుంచి వచ్చే నెల నాలుగో తేది వరకు జరిగే పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను చేసినట్లు నల్లబెల్లి మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యను అభ్యసిస్తున్న 354 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. తెలుగు మీడియంలో ఐదుగురు విద్యార్థులు ఇందులో బాలురు నలుగురు, బాలిక ఒకరు ఉండగా ఇంగ్లీష్ మీడియంలో 349 మంది విద్యార్థుల్లో 180 మంది బాలురు 169 మంది బాలికలు మొత్తంగా 354 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించి ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు కారుణ్య జ్యోతి ఇంగ్లీషన మీడియం హైస్కూల్లో 240 మంది పరీక్షలకు పాల్గొనే కెపాసిటీ ఉండగా పరీక్షల్లో పాల్గొనే వారు మాత్రం 354 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆమె తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి ఒత్తిళ్లకు భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛగా పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

**-పరీక్షా కేంద్రాల వద్ద 144, 163 బిఎస్ఎస్ఎస్ సెక్షన్ అమలు: ఎస్ఐ బి.గోవర్ధన్....**

నేటి నుంచి వచ్చే నెల నాలుగో తేది వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారము పరీక్షా కేంద్రం సమీపంలోని సుమారు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్‌తో పాటు 163 బిఎస్ఎస్ఎస్ సెక్షన్ ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జరిగే పదవ తరగతి పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరైనా గుమిగూడిన పరీక్షలు రాసే విద్యార్థులతో పాటు పరీక్షలు నిర్వహించే అధికారులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన వారిపై పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఎట్టకేలకు విడుదలైన పెండింగ్ బిల్లులు

**-విద్యాశాఖ యంత్రాంగాన్ని కదిలించిన వార్త కథనం**

**-వార్త కథనానికి స్పందన**

**-వార్తను అభినందించిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు**

*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*


మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఈ నెల 15న వార్త పత్రికలో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన కథనాన్ని మన వార్త పత్రికలో ప్రచురించడంతో ఈ కథనం విద్యాశాఖ యాంత్రాంగాన్ని కదిలించింది. దీంతో సంబంధిత శాఖ అధికారులు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల బిల్లులను విడుదల చేశారు. వార్త పత్రికలో తమ సమస్యను ప్రచురించడంలతో తమకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల అయ్యాయని హర్షం వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రభాతవార్తను అభినందించారు.

## ప్రజాపాలనలో బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*



ప్రజాపాలనలో రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించకపోవడం సిగ్గు అని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముకా రవి అన్నారు. గురువారం పిడిఎస్‌యు నర్సంపేట మండలంలో కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యరంగానికి తక్కువ నిధులు కావాలనే రేవంత్ రెడ్డి సర్కారు కేటాయిస్తుందన్నారు. 23వేల నూట ఎనిమిది కోట్లు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్‌కు సంబంధించింది 8వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యారంగానికి 30శాతం నిధులు కేయించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రమేష్, గణేష్, సాయి, రవితేజ, రాజు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలి

*నర్సంపేట, మార్చి 20, ప్రభాతవార్త*



నర్సంపేట మున్సిపాలిటీ సానిటరీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా కమీటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు వేసవి కాలం కాబట్టి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన కార్మికులు ఎండ దెబ్బకి గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. 40డిగ్రీల ఎండ తీవ్రత వల్ల కండ్లు తిరుగుతూ కిందపడిపోతున్నారని ఇప్పటికు ఇద్దరు కార్మికులు ఎండ దెబ్బ కొట్టడం వలన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఒక్కపూట పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలపాక యశోద, హన్మకొండ మరియా, ఉమా, ఉపేంద్ర, ఎల్లమ్మ, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# పాలాభిషేకం చేసిన, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మహాముత్తారం, మార్చి 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కులగణన చేసి బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం అవలంభించిన కుల గణన యావత్తు భారతదేశానికే ఆదర్శం అన్నారు. బీసీ కులాలకు న్యాయం చేస్తూ జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పించిన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. వెనుకబడిన కులాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని, అందరినీ సమంగా చూస్తూ, సమాన వాటా కల్పించాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఒకే రోజు మూడు విజయాలు.. బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు, రాజీవ్ యువ వికాసం అని తెలిపారు. ప్రతిక్షణం ప్రజల బాబు కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. గురువారం మహాముత్తారం మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, పక్కల సడవలి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ వంశరాజ్ ఆధ్వర్యంలో భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అసెంబ్లీలో బీసీ కులగలనణ, ఎస్సీ వర్గీకరణను చట్టం చేసి ఆమోదం తెలిపి మరియు రాజీవ్ యువ



వికాసం తో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశం శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ గారి విగ్రహాన్ని పూలమాలలు వేశారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గారు ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రికి, ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అత్యత్తమ పథకాలతో రైతులకు గిట్టుబాటు ధర, రెండు లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.12000, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఎన్నో పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దూసుకుపోతుంది అని, దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రాలన ఆదర్శం అని అన్నారు. అన్ని వర్గాల, కులాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన మహాన్విత

*భూపాలపల్లి టౌన్, మార్చి 20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన బండారి వసంత రమేష్ కూతురు మహానేత జాతీయస్థాయి అవార్డు గెలుచుకున్నది. హైదరాబాదులోని త్యాగరాజ గాన సభ లో జరిగిన కార్యక్రమంలో ఈ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. కళా రంగంలో విశేషంగా రాణిస్తున్న మహాన్విత గుర్తించిన కే ఎస్ డి చారిటబుల్ ట్రస్టు జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక చేయగా ట్రస్ట్ సభ్యులు వెంకటేష్ కోటేశ్వరమ్మ దైవాజ్ఞ శర్మ అవార్డును అందజేశారు . భూపాలపల్లి పట్టణంలోని 1000 క్వార్టర్స్ కు చెందిన మాస్టర్ నాని పర్యవేక్షణలో మహాన్విత కళా రంగంలో రాణిస్తున్నది.

## అధిక లోడుతో ఊడిపోయిన టిప్పర్ క్యాబిన్

### డ్రైవర్ కు తీవ్ర గాయాలు

*భూపాలపల్లి రూరల్, మార్చి 20, ప్రభాతవార్త:*



అధిక లోడుతో వెళ్తున్న బొగ్గు టిప్పర్ క్యాబిన్ ఉన్నట్టుండి ఒకసారిగా ఊడిపోయింది ఈ ఘటనలో ఆ టిప్పర్ లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి ఏరియా పరిధిలోని ఓసి టు నుంచి బొగ్గు లారీ జెన్కోకు వెళ్తుంది ఏ క్రమంలో మార్గం మధ్యలో స్థానికంగా భూపాలపల్లి జాతీయ రహదారి 100 పడకల ఆసుపత్రి ఎదుట డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా ఉన్నట్టుండి ముందు క్యాబిన్ పూర్తిగా ఊడిపోయి కిందపడి ధ్వంసం అయింది. ఈ ప్రమాదంలో అట్టి టిప్పర్ డ్రైవర్ కాలికి అలాగే కడుపులో గాయాలయ్యాయి గమనించిన స్థానికులు అతన్ని తొలత వందపడకల ఆసుపత్రికి తరలించారు తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించినట్లు తెలిసింది. మొత్తంగా అధికలోడు మూలంగానే ఈ విచిత్రమైన ఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది రోజులుగా వివిధ ఏరియాలనుంచి లారీలో బొగ్గు అధికంగా వెళ్తున్న సంబంధిత ట్రాన్స్పోర్ట్ , సింగరేణి అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ ప్రజల మండిపడుతున్న పరిస్థితి నెలకొంది.

## లారీ ఢీకొని సింగరేణి కార్మికుడికి గాయాలు

*భూపాలపల్లి రూరల్, మార్చి 20, ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో లారీ ఢీకొనడంతో రిటైర్డ్ సింగరేణి కార్మికుడికి గాయాలయ్యాయి ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి ఏరియాలోని ఓసి 2 నుంచి జెన్కోకు బొగ్గు తరలించే లారీ అంబేద్కర్ కూడలి మీదగా వెళ్తుండగా అంబేద్కర్ కూడలి నుంచి సుభాష్ కాలనీ వైపు అతని టు వీలర్ పై రోడ్డు దాటుతుండగా సుభాష్ కాలనీకి చెందిన స్వామి అనే రిటైర్డ్ సింగరేణి కార్మికుడికి ఢీకొట్టింది దీంతో సదరు వ్యక్తి కింద పడిపోగా కాలుకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతని చేరదీసి పక్కకు తీసుకువచ్చి వాహనంలో సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు..

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*మహాముత్తారం, మార్చి 20, ప్రభాతవార్త*



ఐటీ పరిశ్రమల శాసనసభ, వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన ముకులోత్ సీతు నాయక్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా 9వ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు, దస్సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు, గుండాల మహేందర్, వావిళ్ల రవి, పాల్గొన్నారు.

## కేటీపీపీ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*గణపురం మార్చ్ 20 ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్ కేటీపీపీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కెటిపిపి మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల డివిజనల్ ఇంజనీర్ నందిపాటి భాస్కర్, సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. అంజయ్య , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రెనుకుంట్ల కిషన్, , జెరిపోతుల నర్సయ్య, మారెపల్లి రాజు, కెమిస్ట్ నాగయ్య, ఓం!! ఎం , ఆర్టిజన్ కార్మికులు చిలువేరు మల్లయ్య, కొడెపాక రత్నాకర్, మోరె రవి, జెల్ల నాగేందర్, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, దామోదర్, తిరుపతి, శంకర్, ప్రశాంత్, సంపత్ భద్రయ్య, రమేష్, రాజేందర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కుటుంబ సభ్యులను పరామర్శ

*గణపురం మార్చ్ 20 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జన్న మొగిలి మాతృమూర్తి దుర్గమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునుతుల నిషిధర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య నాయకులతో కలిసి మృతురాలికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చదువు రామచంద్ర రెడ్డి , కన్నం యుగదీశ్వర్ , రాష్ట్ర నాయకులు బట్టు రవి , మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు భాస్కర్ రావు ,రామచంద్ర రావు ,సోమా దామోదర్, దుప్పటి భద్రయ్య, మంద మహేష్, దుగ్గిశెట్టి పున్నం చందర్, రావు భూక్యా హరిలాల్, మాదాసు మొగిలి, పెండ్యాల శ్రీకాంత్ వేణు రావు రాజు శివరాత్రి వేణు, రాకేష్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*కురవి,మార్చి20,ప్రభాతవార్త:*

మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ప్రత్యేక చొరవతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని కాకులబోడుతండాకు చెందిన బానోత్ రాముకు 52,500/-, నారాయణపురం గ్రామానికి చెందిన బానోత్ శ్రీకాంత్ 16,500/-, కురవి గ్రామానికి చెందిన అనుబత్తుల ఐలమ్మకు రూ.20,500/- రూపాయల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా బిఆర్ఎస్ నాయకులు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నెహ్రూనాయక్, బాదే నాగన్న, బొడ శ్రీను, మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎస్ఐ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

*గణపురం మార్చి 20 ప్రభాతవార్త*



మండలంలోని గాంధీనగర్ సిఎస్ఐ పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్, లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రభాకర్ మారపెల్లి పరీక్ష సామాగ్రి అందజేశారు. ప్రిన్సిపల్ సిస్టర్ అన్నా జాన్, సిబ్బంది శివాజీ, రత్నం బాబు లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ను మొగుళ్ళపల్లి ఎస్ఐ.బి. అశోక్ అభినందించారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్ టౌన్,మార్చి20,ప్రభాతవార్త: రాష్ట్రఅసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఓబిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీసెల్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఓబిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన 3,04,965 కోట్ల బడ్జెట్‌లో ఓబిసి సంక్షేమానికి 11405కోట్లు, ఎస్సి సంక్షేమానికి రూ.11561కోట్లు, ఎస్టి సంక్షేమానికి 7522కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.3591కోట్లు కేటాయించి అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. విద్యారంగానికి 23వేల కోట్లు, వైద్య రంగానికి 12,400కోట్లు, ఆరు గ్యారెంటీలకు గాను 56084కోట్లు, పంచాయతీరాజ్ గ్రామీణ



అభివృద్ధికి రూ.31604కోట్లు, అంతేగాకుండా గృహలక్ష్మి, సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ, సబ్సిడి వంట గ్యాస్‌లకు మరో 6000కోట్లు కేటాయించారన్నారు. ఇది బడుగు బలహీన వర్గాల బడ్జెట్‌గా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. బిసిలకు ఇచ్చిన హామి మేరకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రం, శంకర్‌నాయక్, ముంజాల రాజేందర్‌గౌడ్, సంపంగి రామచంద్రు, నారాయణనాయక్, ఎస్.కె గఫూర్, విజయలక్ష్మి, దుర్గేష్, రామునాయక్, రాంబాబు, అమ్మి, బద్రి, కాంతి, బుజ్జి, హాంక్లి, యుగందర్, వెంకన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలసిన తుడెందెబ్బ మండల అధ్యక్షుడు

బయ్యారం,మార్చి20,ప్రభాతవార్త:



మండలంలోని వివిధ అభివృద్ధి పనుల ప్రారంబోత్స వాలకు హాజరైన రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)ను తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసిన విధంగా రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ కూడా చేపట్టాలని కోరారు. వర్గీకరణ చేయని యెడల తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## ఘనంగా ఠానునాయక్ వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మార్చి20,ప్రభాతవార్త:



సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఠానునాయక్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యెదుడు ఠానునాయక్ అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి రైతాంగ సాయుధ పోరాటాలను ముందుండి నడిపారన్నారు. అనేక ప్రభుత్వాలు మారినా బంజారా నాయకులకు గుర్తింపు రావడంలేదన్నారు. వెంటనే ట్యాంక్‌బండ్‌పై ఠానునాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మోతిలాల్‌నాయక్, నందులాల్‌నాయక్, సురేష్‌నాయక్, రెడ్యానాయక్, సుమన్‌నాయక్, నరేష్‌నాయక్, రాంబాబునాయక్, మహేష్‌నాయక్, భద్రునాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఠానునాయక్ స్ఫూర్తితో ఉద్యమించాలి

కురవి,మార్చి20,ప్రభాతవార్త: నేటి యువత ఠానునాయక్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఠానునాయక్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు చేసిన పోరాటాలను కొనియాడారు. ఠానునాయక్ లాంటి పోరాట యెధుని చరిత్ర భావితరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ మ్యూజియంతో పాటు ట్యాంక్‌బండ్‌పై వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవానాయక్, లింగానాయక్, దేశ్లానాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,మార్చి20,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరిపెడ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 30రోజుల టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరుగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.జీవన్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో వారు మాట్లాడుతూ స్థానిక మహిళలు రిజిస్ట్రేషన్ చేయించుకొని టైలరింగ్ నేర్చుకోవచ్చున్నారు. ఈ కోర్సు కళాశాల విద్యార్థులకు ఉచితమని, స్థానిక మహిళలకు ప్రవేశ రుసుం రూ.1వెయ్యి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 20నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని ఈ నెల 25నుండి ఏప్రిల్ 25వరకు కోర్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మేఘమాల, డాక్టర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొరకు కూపన్లు తీసుకోవాలి

**-కురవి తహాశీల్దారు సైదులు**

కురవి,మార్చి20.ప్రభాతవార్త:



మండలంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సిసిరోడ్లు, భవనాలకు సంబందించి ఎంత ఇసుక అవసరం ఉన్నదో దానికి సంబందించి తహాశీల్దారుకు రిక్వేస్ట్ ఇచ్చి డిడి చెల్లించినట్లైతే కూపన్లు జారీ చేయడం జరుగుతుందని మరిపెడ తహాశీల్దారు దొడ్డారపు సైదులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఎవరైతే కొత్తగా ఇసుక ఇండ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ఉందో వారు గ్రామపంచాయతీ సెక్రటరీ ధరఖాస్తు ఇస్తే వారు పరిశీలించి తహాశీల్దారుకు ఫార్వర్డ్ చేస్తారని, తహాశీల్దారు పరిశీలించి కూపన్లు జారీ చేస్తారన్నారు. పూర్తి వివరాలకు తహాశీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. వారి వెంట ఆర్.ఐ రెడ్డిమల్ల శరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని కలసిన మండల పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులు

బయ్యారం,మార్చి20,ప్రభాతవార్త:



ఇటీవల నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పింగలి శ్రీపాల్‌రెడ్డిని గురువారం బయ్యారం పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌నాయక్, నీలం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, హనుమ, టీచర్లు ఉన్నారు.





## పదొవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి20,ప్రభాతవార్త:



నేటి నుండి జరుగబోయే పదొవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ తెలిపారు. గురువారం జిల్లాలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరీక్ష కేంద్రాలతోపాటు, పరీక్ష కేంద్రం అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, సీసీ కెమెరాల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా తదితర సమస్యలు లేకుండా చూడాలన్నారు. పరీక్ష సమయంలో సమీపంలోని జీరాక్స్ సెంటర్లు మూసి వేయడం జరుగుతుందని, 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష సమయాల్లో టైం టు టైం బస్సులు నడుపాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచాలన్నారు.

## ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి20,ప్రభాతవార్త:




జిల్లాలో ఇళ్ల నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ అధికారి హాల్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ శంకర్, తాడబోయిన శ్రీశైలంలతో కలసి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రకటన చేశారని అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా ఇళ్ల నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్‌రావు, వెంకన్న, శ్రీనివాస్, రాము, బిచ్చా, రాము, శ్రీశైలం, యాదగిరి, మౌలానా, మురళి, రహింభాషా, దస్తగిరి, కొండయ్య, సుధాకర్, ప్రసాద్, సాంబయ్య, ఐలయ్య, నాగన్న, తోట శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కురవి,మార్చి20,ప్రభాతవార్త:



మండలంలోని ఎంపియుపిఎస్ తట్లుపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగీరు నిరంజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తొటి విద్యార్థులకు విద్యాబోధనలు చేశారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సత్యనారాయణ, చౌకత్‌అలీ, దివ్యజ్యోతి, మాధవరావు, నరేందర్, ఉదయ్ కృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం : కాంగ్రెస్

నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాసంతో యువతకు ప్రోత్స హాంను అందిస్తుందని, తెలంగాణలో యువతకోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతితక్కువ సమయంలోనే వేలాధి ఉద్యోగాలు అందించడంతోపాటు, యువ వికాసంతో యువతకు అండదండలుగా నిలస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మహబాద్ డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డితోపాటు



స్దానికి ఎమ్మెల్యే డా. మురళినాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి అందించేందుకుగాను ఆర్దిక సహాయం అందించడం ద్వార వారికి సాధికారితి కల్పించడానికి రాజీవ్ యువవికాసం పథకంను ప్రారంభించడం, ఈ పథకంనకు అసెంబ్లీలో రూ. 6వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం హర్షింపతగ్గ విషయం అన్నారు. ఈ స్కీంతో యువత స్వయం ఉపాధి పెంపొందించుకోవడంతోపాటు ప్రభుత్వం ఇచ్చే రుణం రూ. 3లక్షలతో ఆర్దికంగా యువత నిలదొక్కుకునేందుకు ఎంతో ఉపయోగపడ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువనాయకులు రావుల సతీష్, బాన్కర్ నాయక్, మౌనేందర్, దానరి ప్రకాష్, యాకుబ్, బీమన్న, రాజు, బాబురావు, క్రాంతి కుమార్, శ్రీకాంత్, బొజ్య, హన్మంతు, లింగమూర్తి, కుమార్, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 20



మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద అక్షయపాత్ర ఫౌండేషన్ సమక్షంలో చిన్నాల ప్రశాంత్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల ఇన్చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ చే గురు వారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు బాటసారులు ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అక్షయపాత్ర ఫౌండేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ కార్యదర్శి లక్ష్మీ ్రకాంత్, కొమ్మనబోయిన మహేందర్, నద్ధునూరి ప్రశాంత్, సింగిరెడ్డి రాములు, చిన్నాల ప్రశాంత్, చెడుపాక రఘు, గుజ్జునూరి లక్ష ్మయ్య పాల్గొన్నారు

## దర్శనం వెంకటయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 20



మండలం లోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన దర్శనం వెంకటయ్య రేవంత్ రెడ్డి పాలనను విమర్శిస్తూ పురుష పదజాలం వాడినందుకు సిసిఎస్ పోలీసులు మఫ్టీలో వచ్చిన సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం మధ్యాహ్నం తమ కార్యాలయానికి తీసుకువెళ్లి విచారించిన అనంతరం తిరిగి వెంకటయ్య ఇంటి వద్ద రాత్రి వదిలి వెళ్ళారు ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బాధితుడిని పరామర్శించి వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి 50 కేజీల బియ్యం అందజేశారు వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు నామాల మహేష్, పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మాజీ సర్పంచ్ దర్శనం బిక్షపతి, రాయిలి ఉప్పలయ్య, కారుపోతుల సుమన్, గంగాధర్, సురేందర్, శేఖర్, లక్ష్మీ ్మ నర్సు, రాము తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్ష నిర్వాణకు ఏర్పాట్లు పూర్తి

**మండల విద్యాశాఖ**

**అధికారి రామ్మోహన్ రావు**

నర్సింహులపేట, ప్రభాతవార్త

నేటి నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్షల నిర్వాణ ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని తెలం గాణ ఆదర్శ మోడల్ పాఠశాలలో 10వ తరగతి సెంటర్ను పరిశీలించి అనంతరం ఆయన



మాట్లాడుతూ మండలంలోని పెద్దనాగర హై స్కూల్ కేజీబీ నర్సింలపేట ఉన్నత పాఠశాల తెలంగాణ ఆదర్శ మోడల్ పాఠశాల మొత్తం 225 మంది పిల్లలు హాజరు కావడం జరుగుతుందని ఈ సెంటర్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసూలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

తొర్రూరు, మర్చి 20, ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ అధికారులతో కలిసి వివిధ పనులను పరిశీలించారు. హరిపిరాల రోడ్డులోని అమృత్ పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పైపులైన్ ఎంతో కీలకమని గడువులోపల పనులను పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలోని పెద్దచెరువు వద్ద మినీ ట్యాక్‌బండ్ నిర్మాణ పనులకోసం రాష్ట్ర ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వార రూ. 5 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణంతో ప్రజలకు విశ్రాంతి కోసం విహార స్థలం





అవుతుందని అన్నారు. పర్యాటక అభివృద్ధి కోసం నీటి నిల్లవ సామర్థ్యం పెంపు గ్రీనరి తో కూడిన ఆరోగ్యకరమైన వాతవరణం ఈ నిర్మాణంతో అందుబాటులోకి వస్తాయని అన్నారు. పనుల నాణ్యతపై రాజీపడేది లేదని పనులను వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరి వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించి చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంతోష్ కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూనాయక్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, జినుగ సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చాపల బాపురెడ్డి, హమ్యానాయక్, సోమరాజశేఖర్, మంగళ ్పల్లి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సిఎం సహాయనిధి పేదలకు వరం

చిన్నగూడూరు, మార్చి 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్రంలోని ఎందరో ప్రాణాలను కాపాడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుల రావుల రాంరెడ్డి అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ ప్రత్యేక చోరవతో చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంచాతండాకు చెందిన లబ్ధిదారునికి చెక్కు మంజూరు కాగా గురువారం అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల ప్రమోద్‌రెడ్డి, గాండ్ల భద్రయ్య, డిఎస్ మేగ్య, జగన్, నాగయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించడమే లక్ష్యం

నెల్లికుదురు, మార్చి 20, ప్రభాతవార్త



విద్యార్ధులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించడమే లక్ష్యంతో పాఠశాలలో సృజనాత్మకత అనేక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వినూత్నమైన పరిజ్ఞానంతో కూడిన ఎగ్జిబిట్లను ప్రదర్శించినట్లు మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఎంపియుపిఎస్ పాఠశాల ఎచ్ఎం ఎం వెంకటేష్ తెలిపారు. గురువారం బ్రాహ్మణకొత్తపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో సుమారు 40 రకాలైన వినూత్నమైన శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన ఎగ్జిబిట్లను విద్యార్ధులచే ప్రదర్శించారు. పాఠశాలలో నిర్వహించిన ఎగ్జిబిట్ల ప్రదర్శనలు మాయబంతి, చల్లటిమంట, ఆస్ట్రోనాట్, రక్తపరీక్షల నమూన విదానం వంటివాటిని తిలకించడానికి వివిద పాఠశాలల అద్యాపకులతో పాటు విద్యార్ధులు సందర్శించారు. పాఠశాల అద్యాపకులు సాయి ప్రసాద్, అశోక్, యాకుబ్‌రెడ్డి, అనీల్‌కుమార్, సంపత్ కుమార్‌లతోపాటు ఎపిసి చైర్మెన్ తాళ్ళ సునిత తదితరులు పాల్గొన్నారు.

## దృష్టిలోపం కారణం కాకూడదు

తొర్రూరు, మార్చి 20, ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తుకు దృష్టిలోపాలు కారణం కాకుండా నవరించడంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్బీఎస్కె) ముందుంటుందని వైద్యాధికారిణి ప్రియాంక, నందన అన్నారు. గురువారం ఆర్ బి ఎస్ కే తొర్రూరు టీం ఆధ్వర్యంలో మండలంలోని సోమషల్ వెల్ఫేర్, ఎంజేపీ పాఠశాలో విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్బిఎస్కె తొర్రూరు టీం గతనెలలో చేసిన స్క్రీనింగ్ పరీక్షలలో అవసరమైన విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దృష్టిలోపం కారణం కాకూడదని, వారి భివిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉండాలంటే దృష్టి చాల అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందన, రేణుక, నిర్మల, అక్షిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# సిట్టింగ్ ఏర్పాట్లు పరిశీలించిన డిఇఓ

## ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణకు సిద్ధం

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

గూడూరులో ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలో హాల్‌టికెట్ నంబర్లు ఉపయోగిస్తూ చేస్తున్న సిట్టింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈనెల 21 నుండి జరగనున్నఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు గూడూరులో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మండల వ్యాప్తంగా వివిధ యాజమాన్యాల కింద పని చేస్తున్న 14 పాఠశాలల నుండి 510 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఈమేరకు గురువారం మండలంలో పర్యటించిన డిఇఓ ఈ మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మీఓ రవికుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు గూడూరులోని మూడు పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత చిత్తంతో ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలు రాయాలని, నిర్దేశిత సమయంలోపు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో ఫ్యాన్లు, మంచినీరు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 35 మంది ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ చంద్రశేఖర్‌ఆజాద్, సెంటర్ల సిఎస్‌లు, డిఓలు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూమాట ఇచ్చాను...

## నిలబెట్టుకున్నాను మంత్రి సీతక్క

*కొ్ౖత్తగూడ మార్చి 20 ప్రభాతవార్త*

ఇచ్చిన మాట ప్రకారం మండల కేంద్రంలోని గాంధీనగర్ గిరిజన ఆశ్రమ సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు 20 కంప్యూటర్లు, మంచి నీటి సౌకర్యం కోసం బోరు వేయించి తన మాట నిలుపుకున్నానని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం విధులు మంజూరు చేస్తానని అన్నారు. ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పుంజ రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభించారు. అక్కడ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆమె వెంట తాసిల్దార్ రమాదేవి, ఐటీడీఏ పి ఓ చిత్ర మిశ్రా, అధికారులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ మండలాలకు గోదావరి జలాలు అందించాలి.

## మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

*కొత్తగూడ మార్చి 20 ప్రభాతవార్త*

గోదావరి జలాలను కొత్తగూడ, గంగారం ప్రాంతాలకు మళ్లించి ఏజెన్సీ ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని, కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పంటలు, ఇండ్లు, అడవులు అగ్నికి ఆహుతి అవుతూ అనేక నష్టాలని ఇప్పటికే చవిచూసిన ఘటనలు ఉన్నాయని నర్సంపేట లేదా మహబూబాబాద్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతున్నదని దీనిని దృష్టిలో పెట్టుకొని కొత్తగూడలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికై ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఇక్కడ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యాదగిరి యుగంధర్, దేవులపల్లి మంగన్న, మద్దెల వెంకటేష్, విజయ, పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

*గంగారం మార్చి 20ప్రభాత*

వాగ్తంగారంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. అదేవిధంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానకి, ఎస్సి వర్గీకరణ పోరాటంలో అమరత్వం పొందిన మాదిగ అమరవీరులకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్ల పోరాటంలో మేము సైతం అని ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ ఉద్యమాభి వందనాలు తెలుపుతున్నదన్నారు. మందకృష్ణ మాదిగ సబ్బండ వర్గాల కోసం ఏ కార్యచరణ తీసుకున్న తమ వంతు సహకారం ఉంటుందన్నారు. తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ప్రాణత్యాగం, మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ చట్టం అని అన్నారు. మాదిగ మాదిగ ఉప కులాల కోసం మే కాకుండా ఆదివాసి గిరిజనుల కోసం అణగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి మందకృష్ణ మాదిగ అభినవ అంబేడ్కం˘య్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు దార చిరంజీవి, మెంతినీ యాకయ్య, మెంతినీ వెంకన్న, పెరకా ప్రసాద్, శారద, పెరక కిరణ్, పెరక రామస్వామి, పెరిక లాలయ్య, మెంతిని పద్మ, పెరక స్టాలిన్, యోహాను, బిట్టు, వివిద కుల సంఘాల నాయకులు, పీసా గ్రామ కమిటీ సభ్యులు పర్శక వీరస్వామి కోటెం రవి, బూర్కా శ్రీరాములు, భరత్, బీసీ సంఘం నాయకులు కాసుల వేణు ఆంజనేయులు, రామ్, సలీం పాల్గొన్నారు



# బ్రాహ్మణపల్లిలో సిసిరోడ్ పనులు ప్రారంభం

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన సిసిరోడ్డు పనులను కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె



సతీష్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడి కలలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే సాకారమవుతాయని, పార్టీలకతీతంగా అర్హులైన వారందరు సంక్షేమ, అభివృద్ధిఫలాలు అందుకుంటారని అన్నారు. పార్టీ కొరకు నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటు ందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ అఖిల్, గ్రామ కార్యదర్శి రమేష్, పార్టీ నాయకులు బొల్లి సారయ్య, బాలు, కీర్యా, దేవేందర్, వీరన్న, శ్రీను, మధు, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

# జెఎసి అధ్యక్షుడిగా కందిక శంకర్

*గూడూరు, మార్చి 20, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ జెఎసి మండల అధ్యక్షుడిగా మండలంలోని గుండెంగ గ్రామానికి చెందిన కందిక శంకర్



నియామకమయ్యారు. ఈమేరకు జెఎసి జిల్లా అధ్యక్షుడు పందుల సారయ్య గురువారం శంకర్‌కు నియామకపత్రం అందజేసారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జెఎసి రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.

# క్రమం తప్పని మందులతో క్షయ అంతం

*గంగారం మార్చి20 ప్రభాతవా*

గ్తంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రధానమంత్రి టీబి ముక్తాభియాన్ కార్యక్రమంలో భాగంగా దాతల సహకారంతో14 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ టీబి ని నయం చేయాలంటే క్రమం తప్పని మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే త్వరగా తగ్గిపోతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిడ్స్ అందించినటువంటి హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం మరియు గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యారాలు ప్రత్యూష ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీకాంత్, డాక్టర్ సాయినాథ్, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపీచంద్ క్షయ వ్యాధి సిబ్బంది భాస్కర్, నీలిమ,అశోక్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు నిరసన దీక్ష

### - పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
### - దీక్షా శిబిరం వద్ద పురుగుమందు డబ్బాతో రైతు ఆత్మహత్యాయత్నం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని రైతు నిరసన దీక్షా కార్యక్రమంలో గురువారం ఎండిన పంట పొలాలకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి న్యాయం చేయాలని ఈసందర్భంగా దయాకర్‌రావు డిమాండ్ చేశారు. కాగా, దీక్ష శిబిరం వద్ద దేవరుప్పుల మండలం పెద్దమదూరుకు చెందిన దాశరథం అనే రైతు మాట్లాడుతూ రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకొని నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా 25వేలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ఏసీ రూముల్లో ఉంటూ రైతుల బాధలను పట్టించుకోవడం లేదని, గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న దయాకర్‌రావు హయాంలో ఇలాంటి బాధలు లేవని తన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడున్న ప్రభుత్వంపట్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి వచ్చిందంటూ తన బాధను ధర్నాలో వివరిస్తూ ఒక్కసారిగా తాను తీసుకొచ్చిన పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్‌పార్టీకి చెందిన కొందరు నాయకులు రైతును అడ్డుకుని అతడి చేతిలోని పురుగుమందు డబ్బాను తీసుకున్నారు. అనంతరం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నష్టపరిహారం వచ్చేలా చేస్తానని, ప్రభుత్వంతో మాట్లాడి మీకు న్యాయం చేసేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం త్యాగం, సహనానికి ప్రతీ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు

### కాటారం ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 20, ప్రభాతవార్త



కాటారం మండలంలోని బిఎల్ఎం గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..రంజాన్ మాసం త్యాగం, సహనానికి ప్రతీక అని, సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని తెలిపారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలి..
### దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కాళేశ్వరంలో మే 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్షి ంచారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటుకు స్థలం నిర్ణయించడం, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, పురుషులు, మహిళల కోసం శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. గోదావరి హారతికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిచేయాల్సిన శాశ్వత, తాత్కాలిక పనులకు ముందుగానే షెడ్యూల్ తయారు చేసుకోవాలని, సిబ్బందిని పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అంచనాల్లో వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదికలు రెండు రోజుల్లో అందచేయాలని సూచించారు. పుష్కర సమాచారం తెలిసేలా ప్రత్యేకంగా యాప్ తయారు చేయాలని, విస్తృత ప్రచారానికి అంబాసిడర్ ను నియమించాలని తెలిపారు. పుష్కర 12 రోజుల కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఈఓను ఆదేశించారు. వేడి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం గోదావరిలో చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో నీటి నిల్వలను పరిశీలించాలని తెలిపారు. సత్రం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖ ప్రాంతాలలో ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. గోదావరిలోకి భక్తులు వెళ్ళకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతకు ముందు విఐపి ఘాట్, గోదావరి ఘాటు వద్ద చేపట్టనున్న పనులను, సత్రం పనులను పరిశీలించారు. తదుపరి ఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనుల ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఆర్జేసీ రామకృష్ణారావు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్, విద్యుత్, దేవస్థానం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఏజెన్సీలోని మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తాం
### -రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)

బయ్యారం,మార్చి20,ప్రభాతవార్త:





రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. గురువారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సిఎం రేవంత్ సర్కార్ ముందుందన్నారు. మండలంలోని లక్ష్మీనర్సింహపురం నుండి గౌరారం వెళ్లే రహదారిలో ఉన్న వట్టేవాగు బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులకు మూడు కోట్ల నిధులు మంజూరు చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. గౌరారం నుండి వినోభనగర్, గురిమెల్ల వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి 3.10కోట్ల వ్యయంతో పనులు పూర్తి కాగా బీటీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. మండలకేంద్రం నుండి మొట్లతిమ్మాపురం వెళ్లే రహదారి వట్టేవాగు బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల నిధులతో పనులుగావించి బ్రిడ్జి ప్రారంభోత్సవం గావించారు. మండలంలో సుమారు 10కోట్ల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం రెండు పంటలు పండితేనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఇక్కడ ఒకటే పంట పండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీరు పాకాల చెరువుకు, పాకాల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పందిపంపుల వాగులోకి పంప్ చేసి అట్టి నీరు బయ్యారం చెరువుకు పంపించి మండలంలో రెండు పంటలు పండే విధంగా కృషి చేస్తామన్నారు. ఏజెన్సీ గ్రామాలకు సిఎం రేవంత్ సర్కార్ ఐటిడిఏ నిధులు 17వేల కోట్లు వెచ్చించిందని ఆ నిధులతో ఈ ప్రాంత రోడ్లు, రవాణా సౌకర్యాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎవరు అధైర్యపడొద్దని పథకాలు వెనుకా ముందు అందరికి అందుతాయన్నారు. ఒసి వర్గాల్లో కటిక పేదవారు ఉన్నారని వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషిచేస్తామన్నారు. గిరిజన ప్రాంతాలకు ఐటిడిఏల ద్వారా అత్యధిక నిధులు, ఇండ్లు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కొరగా వారు అధనవు ఇళ్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగిందని రాబోయే కాలంలో ప్రతి పేదవానికి ఇండ్లు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 57వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఉద్యోగాలు రానటువంటి వారికి రాజీవ్ యువ వికాసం కింద నాలుగు లక్షలు ఇవ్వడం జరుగుతుందని అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి నాకు విడదీయరాని సంబంధం ఉందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు చేసి మీ ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్, డీఎస్పీ తిరుపతిరావు, ఆర్డీవో కృష్ణవేణి, సిఐ రవికుమార్, తహశీల్దారు వి.విజయ, ఎంపిడివో విజయలక్ష్మి, బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎస్సై తిరుపతి, డి.ఈ చందర్, ఎ.ఈ శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్, సుధాకర్‌రెడ్డి,



వెంకటపతి, శ్రీనివాస్, నర్సయ్య, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంగా చదవాలి

**-ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**-చింతకింది కుమారస్వామి**



*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*

ప్రతి బీసీ యువత కష్టపడి ఇష్టంగా చదువుకొని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రానికి చెందిన ఉడుత రాజన్న రమణి దంపతుల చిన్న కూతురు మౌనిక ఇటీవల భద్రాద్రి జోన్‌లోని తొమ్మిదవ ర్యాంకు సాధించి గ్రేడ్ 1 ఫలితాల్లో ఐసిడిఎస్ శాఖలో సూపర్వైజర్‌గా ఉద్యోగాన్ని సాధించింది. ఈ సందర్భంగా గురువారం కుమారస్వామి నేరుగా ఆ బాలిక ఇంటికి వెళ్లి బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలికతో పాటు బాలిక తల్లిదండ్రులను శాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ బీసీ యువత మౌనికను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువుల్లో రానించడంతోపాటు లక్ష్యసాధన వైపు వడివడిగా అడుగులు వేయాలన్నారు. కష్టపడి ఇష్టంగా చదువుకుంటే ఎంతటి కష్టతరమైన విజయం ఆ విద్యార్థికి దాసోహం అవుతుందని దీనికి చక్కటి ఉదాహరణ మౌనిక సాధించిన ప్రభుత్వ కొలువేనని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో రాణించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అలా రాణించాలంటే చదువు ఒక్కటే మార్గమని గమనించి సమాజాన్ని చైతన్య పరచడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. వీరి వెంట భోగా వీరభద్రయ్య, దేవులపల్లి శ్రీనివాస్, సామల వీరన్న, శ్రీహరి, వేముల రాజు, కడియాల క్రాంతికుమార్, సామల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిరాక్స్ షాపులు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు

**-ఎస్ఐ వి.గోవర్ధన్**

*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*



నేటి నుండి పదవ తరగతి పరీక్షల నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జిరాక్స్ సెంటర్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఆయా జిరాక్స్ సెంటర్ నిర్వాహకులకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము నోటీసులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి వచ్చే నెల నాలుగో తేది వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా జిరాక్స్ సెంటర్‌లను పరీక్షా సమయంలో మూసివేయాలని అవగాహన కల్పించి షాపు యజమానులకు ఆదేశాలు జారీ చేసి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈర్యతండ అంగన్‌వాడి కేంద్రంలో అన్నప్రాసనలు

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని ఈర్యతండా అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో ఆరు నెలల వయసున్న చిన్నారులకు ఘనంగా అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుండే పౌష్టికాహారాన్ని తగిన మోతాదులో ఇవ్వాలన్నారు. వీరి ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పవనకుమారి, ఉపాధ్యాయులు ఆరాధన స్థానికులు రజిత, పావని, యాకమ్మ, స్వాతి, మౌనిక, విజయ, తదితరులు ఉన్నారు.

## దేశ సమైఖ్యతపై అవగాహన పెంచుకోవాలి



*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు దేశసమైఖ్యతపై అవగాహన పెంచుకోవాలని ఎంఇవో సరళ అన్నారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ మన దేశం ఎన్నో మతాలు, ఆచార సంప్రదాయాలకు నిలయంగా ఉంటుందన్నారు. అయినప్పటికి దేశ సమైఖ్యత ఎప్పుడు బలంగా ఉంటుందన్నారు. కాగా హర్యాన కేంద్ర పాలిత ప్రాంతాల ఆచార సాంప్రదాయాలు వంటి పలు అంశాలపైన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*

మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం జరుగుతుందని విద్యుత్ ఎఇ యోగానంద్ తెలిపారు. చెన్నారావుపేట ఉప్పరపల్లి విద్యుత్ లైన్లలో మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ఇందుకు గాను అమీనాబాద్, ఉప్పరపల్లి, చెన్నారావుపేట, ఉపకేంద్రాలలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## పది పరీక్షా కేంద్రాల సందర్శన

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*



మండలంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను మండల స్థాయి అధికారులు గురువారం సందర్శించారు. పది వార్షిక పరీక్షలు నేటి నుండి ఏప్రిల్ 3వరకు జరుగనున్నాయి. ఇందుకు గాను మండలంలోని చెన్నారావుపేట హైస్కూల్‌తో పాటు అమీనాబాద్ మోడల్ పాఠశాలలో పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎంఇవో సరళ, ఎస్ఐ రాజేష్‌రెడ్డి పరీక్షల చీఫ్‌సూపరిండెంట్లు పాపమ్మ, వెంకటరామ్‌లు పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్లు, విద్యార్థుల సౌకర్యాలను వంటి అంశాలపై వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9.30 నుండి 12.30 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులంతా ఉదయం 9గంటల లోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. చెన్నారావుపేట పరీక్ష కేంద్రంలో 174మంది, అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో 258మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. కాగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. పరిసర ప్రాంతాల్లో జనాలు గుమి కూడవద్దని, మీసేవా జిరాక్స్ సెంటర్‌లను మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్ష నిర్వాహణకు ఏమాత్రం ఆటంకం కలిగించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాటు పూర్తి

*దుగ్గొండి, మార్చి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏర్పాటు పూర్తి చేశామని మండల విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దుగ్గొండి సెంటర్లో 140 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసున్నారన్నారు. చీఫ్ సూపరిండెంట్ ఎలుగొండ రామస్వామి, డిపార్మెంట్ ఆఫీసర్ సిహెచ్ రామస్వామి, సిట్టింగ్ స్కార్డ్ రాంబాబు, 8మంది ఇన్విజిలేటర్లు కాగా మల్లంపల్లి హైస్కూల్లో 110 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తున్నారన్నారు. చీఫ్ సూపరిడెంట్ భద్రమ్మ, డిపార్ట్‌మెంట్ అధికారి శ్రీధర్ బాబు, సిట్టింగ్ స్కాడ్‌గా ఉమారాణి, 7గురు ఇన్విజిలేటర్లు ఉన్నారన్నారు. అనంతరం రెండు సెంటర్లను స్థానిక ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలన్నారు. పరీక్ష సెంటర్లో సెక్షన్ 163 డిఎన్ఎస్ఎస్(144), సిఆర్‌పిసి సెక్షన్ విధించాలన్నారు. విద్యార్థులను మంచి వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చేయాలన్నారు. రెండు సెంటర్లో పరీక్షలు రాసే విద్యార్థులు 650మంది విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రంజిత్ కుమార్, కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం ప్లేట్ల పంపిణి

*చెన్నారావుపేట, మార్చి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో తండ్రి జ్ఞాపకార్థం పలువురికి ప్లేట్లను అందించారు. గ్రామానికి చెందిన గాదగోని సదయ్యగౌడ్ గతంలో అనారోగ్యంతో మృతిచెందారు. అతని తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు రాజు సంధ్యగౌడ్ దంపతులు ముందుకువచ్చారు. ఈ మేరకు మండలంలోని బోజర్వు గ్రామంలో 30మంది విద్యార్థులకు ప్లేట్లను అందిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇలానే పాఠశాల అభివృద్ధికి సహితం సహకారం అందించాలన్నారు. ప్లేట్లు అందించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎ.రవీందర్, ఉపాధ్యాయులు విజేందర్‌రావు, పరమేశ్వర్, రమేష్, అంగన్వాడి సిబ్బంది స్వర్ణలత, అమ్మాజి సుజాత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారాన్ని భుజించాలి ఆరోగ్యవంతంగా జీవించాలి

**-వైద్యాధికారి నిఖిల**

*నల్లబెల్లి, మార్చి 20, ప్రభాతవార్త*



ప్రతి బాలిక పోషకాహారాన్ని భుజించడంతో పాటు నిత్య వ్యాయమం చేస్తూ ఆరోగ్యవంతంగా జీవించాలని ప్రభుత్వ వైద్యాధికారి నిఖిల విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీత ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద్యాధికారి నిఖిల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. విద్యార్థుల్లోని రక్తహీనత తదితర రుగ్మతలను గుర్తించిన ఆమె తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడంతో పాటు ఆటపాటల్లో రాణిస్తూ నిత్య వ్యాయామం చేసి పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే అనారోగ్య పరిస్థితికి స్వస్తి చెప్పవచ్చుని ఆమె పేర్కొన్నారు. తరచూ చేతులను శుభ్రపరచుకోవడంతోపాటు వేసవికాలంలో మజ్జిగ ఏఆర్ఎస్ ద్రావము, తాగునీరు ఎక్కువగా తీసుకొని వడదెబ్బకు గురికాకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వైద్య సిబ్బంది వి కోమల, హెప్సిబా, మాధవి, ఆశా వర్కర్లు నిర్మల, శ్రీలత, పుష్ప, ఏఎన్ఎం జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే కడియం

రఘునాథపల్లి, మార్చి20 ప్రభాతవార్త : నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబంధించిన 32మంది కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 32లక్షల 03వేల 712రూపాయల విలువ గలచెక్కులను అలాగే 40మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 16లక్షల 74వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం 48లక్షల 78వేల 212రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థికసహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.



నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరో 1500ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లుస్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీఇచ్చారు. వచ్చే వర్షాకాలం లోగ నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదనిహామీ ఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, తాసిల్దార్ ఎండి మోసిన్, ఎంపీడీవో శ్రీనివాస్ ఆర్ఐ శరత్చంద్ర, శ్రీనివాస్, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త : బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చిత్రపటాలకు ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి గురువారం పాలభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొని, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, జంగిటి విద్యానాథ్, ఇజ్జగిరి రాములు, ఆముదాల మల్లారెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, గిద్దల రమేష్, గణపురం నాగేష్, మల్లవరం అరవింద్ రెడ్డి, సూత్రపు రమేష్, పెనువెల్లి వెంకన్న, కూరాకుల రవి, జంగిటి నరేష్, నల్ల మహేందర్ ,చింతల కర్ణాకర్, కర్రె నరేష్, మాజీ ఉప సర్పంచ్ హరికృష్ణ,బొట్టు సుధాకర్, అ ఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.



## దేవాదుల నీటి విడుదల కోసం వినతి

బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త :



దేవాదులనీటి విడుదల కోసం ఈఈ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శాదగొండ కరుణాకర్ రెడ్డి బృందం కలిశారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని కట్కూర్, బండనగరం, వివిఎస్ఆర్ నగర్, మద్దూరు మండలంలోని బంజారా గ్రామాల రైతుల బృందం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.శాదగొండ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదుల నీటిపారుదల శాఖ ఈఈ బి. మంగీలాల్ ను కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నీటి విడుదల కాకపోవడంతో ఎండిపోతున్న పంట పొలాలను చూపించి వారి గోడును వివరించారు. ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంట చేతికి వచ్చే ముందు ఎండిపోవడం చాలా బాధగా ఉందని ఈ పంటలు ఎండిపోతే అప్పులతో కుటుంబ పోషణ కష్ట మవుతుందని వెంటనే దేవాదుల నీటిని బొమ్మకూరు నుండి తపస్పల్లికి వెళ్లే పెస్ 2పైపు లైన్‌లో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఈఈ నీటిని విడుదల చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని అధికారులు కూడా అందరం సమన్వయంతో పని చేస్తున్నామని, కలెక్టర్ పోలీస్ అన్ని శాఖల అధికారులతో కూడా సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని త్వరలో గ్రామాలకిసాగు నీటిని విడుదల చేస్తామనిహామీ ఇచ్చారు. ఈఈ కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇంద్ల చంద్రమౌళి, బండ మల్లయ్య, బండ ఐలయ్య, సిద్దులు,నిమ్మల కరుణాకర్, జంగిలి స్వామి, ఇంద్ల సిద్దిరాములు, చిగుళ్ళ ఓజయ్య, గొడుగు బలిసిద్దులు, నిమ్మల సాయి, చిగుళ్ళ బాలయ్య, నిమ్మల భాస్కర్, నిమ్మల బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి20 ప్రభాతవార్త : కేయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షులుగా డాక్టర్ పుల్ల శ్రీనివాస్, జనరల్‌సెక్రటరీగా ఎస్.రాము, వైస్ ప్రెసిడెంట్‌గా మెట్టురవి, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) వై.రవికుమార్, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) వై.బాబు, కోశాధికారిగా వి.ప్రేమసాగర్‌లు ఎన్నికయ్యారు. కాగా, డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మూడవ సారి హ్యాట్రిక్ సాధించి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

# కేయూలో సమస్యలపై వీసీకి వినతి



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి20 ప్రభాతవార్త : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో కేయూ వైస్ చాన్సలర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు మెరుగు సాయికుమార్ మాట్లాడుతూ" యూనివర్సిటీ కామన్ మెస్ లో భోజనం నాణ్యత లేదని, తినే భోజనంలో ప్లాస్టిక్ కవర్స్, పురుగులు రావడం జరుగుతుందని, ఇలాంటి భోజనాలు తిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వర్కర్స్ సరిపడ లేనందువలన విద్యార్థులకు ఉదయం టిఫిన్ అందించలేకపోతున్నారని, చాలామంది విద్యార్థులు ఆ పూటకి పస్తులు ఉండడం జరుగుతుందని, విద్యార్థులకు సరిపడ భోజనం అందడం లేదని, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఇది వేసవికాలం కావడం వలన ఎండలు బాగా మండుతున్నవి గదులలో ఫ్యామిలీ లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని గదులలో ఫ్యాన్లు రిపేరుకున్న మరికొన్ని గదులలో మొత్తానికి ఫ్యాన్ లేకపోవడం, ట్యూబ్ లైట్లు స్విచ్ బోర్డ్ పనిచేయకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. హాస్టల్స్‌లో కొన్ని గదులలో బెడ్స్ ఉన్నవి మరికొన్ని గదులలో మొత్తానికి లేనందున విద్యార్థులు నేల పైన పడుకుంటున్నారని తెలిపారు. గదులలో తగినన్ని బెడ్స్ లేనందున కొందరు విద్యార్థులు బెడ్స్ పైన మరి కొందరు విద్యార్థులు నేల పైన పడుకుని ఇబ్బంది పడుతున్నారు. కావున గదులలోని విద్యార్థులకు సరిపడా బెడ్స్ కేటాయించాలని, బాత్రూంలో వాటర్ లీకేజ్ వలన వస్తున్న మురికి నీరు నిలువ నిలవడం వలన దుర్వాసన రావడం జరుగుతుందని, దోమల పెరుగుదల ఎక్కువ అవుతుంది అలాగే టాయిలెట్స్ కూడా పరిశుభ్రంగా లేవు వాటి నుంచి దుర్వాసన గదులలోకి రావడం వలన విద్యార్థులు అవస్త పడుతున్నారన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలి లేనిచో విద్యార్థులతో నిర్మించే ఉద్యమ పరిపసనాలకు యూనివర్సిటీ యజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సెక్రటరీ చింతకాయల శివ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పసుపులేటి పూజ, ఉబ్బాటి హరికృష్ణ, సంయుక్త, అభినయ్ ,విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అజీజ్ ఖాన్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్

ప్రభాతవార్త సుబేదారి:

గురువారం రోజు ఉదయం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆద్వర్యంలో క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 465 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ . ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్ గారు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి శ్యాం ప్రసాద్ గారు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ గారు, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, , కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సారంగపాణి హ్యాండ్ బాల్ కార్యదర్శి పవన్ కుమార్, నెట్ బాల్ కందుల సృజన్ కాంత్, టైక్వాండో కార్యదర్శి వెంకటస్వామి, పశ్చిమ నియజకవర్గం యూత్ అధ్యక్షులు ఠాకూర్ కార్తీక్ సింగ్, వివిధ కీల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని రంగాలకు ఆమోదయోగ్యంగా రాష్ట్ర బడ్జెట్

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు అనుకూలం
### విద్యా, వ్యవసాయ రంగాలకు పెద్దపీట..
### రాష్ట్ర దశ, దిశ మార్చే విధంగా బడ్జెట్..
### బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

పరకాల మార్చి 20( ప్రభాత వార్త)

తెలంగాణ అసెంబ్లీలో బుధవారం మంత్రి భట్టి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు ఆమోదయోగ్యంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో అన్నారు. ముచ్చటగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా పారదర్శకంగా ఉంద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గా లకు తగిన ప్రియార్టీ లభించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ రంగానికి కూడా పెద్దపీట వేశారన్నారు. పట్టణాలు పల్లెల అభివృద్ధికి బడ్జెట్ ఎంతో



దోహదపడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, రైతు సంక్షేమానికి అధిక ప్రియార్టీ దక్కిందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు గాను ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11.600 కోట్లు కేటాయించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాలకు కూడా గతంలో కంటే అధిక కేటాయింపులు కేటాయించి చిత్తశుద్ధి చాటారన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో విద్వాంసపాలన కొనసాగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి భట్టి విక్రమార్కులు అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర దశ, దిశ మార్చే విధంగా బడ్జెట్ ఉందన్నారు.

# విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

### బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి
### కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకోరా నిధులు
### ఏఐఫ్ డి ఎస్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జు

మార్చి 20, ప్రభాతవార్త బాలసముద్రం :

విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక నక్కలగుట్ట ప్రాంతంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57 శాతం 0. 2 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందో తెలిసిందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు. కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత సంవత్సరం ఈ సంవత్సరానికి 0.2 శాతం మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు. పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదని ఆయన విమర్శించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 11,600 కోట్ల రూపాయలను కేటాయిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఊసే లేదు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎఫ్ డి.ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు , జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




# పేదల ఆత్మ బంధువు తక్కెళ్ళపల్లి పురుషోత్తమరావు

### కే యు దూర విద్యా కేంద్రం ఎస్సీ ఎస్టీ అధ్యక్షుడు డాక్టర్ కొట్టే భాస్కర్

మార్చి 20, ప్రభాతవార్త బాలసముద్రం :

మాజీమంత్రి తక్కెళ్ళపల్లి పురుషోత్తం రావు సుదీర్ఘకాలం ఉమ్మడి రాష్ట్రంలో సమర్ధవంతంగా మంత్రి పదవులు నిర్వహించి పేతులకు ఆత్మబంధువుగా నిలిచారని కేయూ దూర విద్యా కేంద్రం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టే భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండలో తక్కెళ్ళపల్లి పురుషోత్తమరావు 88వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట కొంపాకలో రజాకార్ల దురాగతాలను ఎదిరించి పేద దళిత బడుగు వర్గాల ప్రాణాలను కాపాడారు అని అన్నారు. ప్రజా జీవితంలో వర్ధన్నపేట వరంగల్ నియోజకవర్గాల నుండి అత్యధిక మెజారిటీతో ఎంఎల్ఏగా గెలుపొంది మంత్రి పదవులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రోడ్లు భవనాల శాఖ మంత్రిగా రాష్ట్రంలో అనేక ఆవాస ప్రాంతాల్లో రోడ్లు, భవనాలు ఏర్పాటు చేశారని అన్నారు. వరంగల్ లో అనేక మందికి ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. నక్సలైట్లకు రాష్ట్ర ప్రభుత్వానికి జరిగిన శాంతి చర్చలలో కీలకమైన బాధ్యతలు నిర్వహించి శాంతిస్థాపన కృషి చేశారు అని అన్నారు. తక్కల్లపల్లి పురుషోత్తం రావు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించి అందరికీ సేవలందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమరావు సతీమణి సువర్ణ, కూతురు రమ, మనవడు మనిష్, వరంగల్ యూత్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దాసి రాందేవ్, వరంగల్ వెస్ట్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఈసంపల్లి క్రాంతి కుమార్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ చేరాల అశోక్, నాగపురి వేణు, తక్కల్లపల్లి రాంభూపాల్ రావు, బజార్ రంగారావు పాల్గొన్నారు.

# పశువుల కు దాహ్నా తీర్చడానికి తొట్టీలు ఏర్పాటు చెయ్యాలి

### బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో బిజెపి మండల అద్యక్షులు విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అద్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ చెట్లు ఎండి పోవడమే కాకుండా ఊరు బయట ఉన్న కుంటలు చెరువులలో ఎండ తాకిడికి నీరు లేకుండా మొత్తం ఎండిపోతుంది తద్వారా రోజు క్రమంగా చెరువలు కుంటలు ఎండి పోతున్న క్రమములో రైతు సోదరుల



కు ప్రభుత్వం పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు చెయ్యాలనీ అన్నారు ప్రభుత్వం వెంటనే ప్రతి ఒక్క గ్రామంలో ఊరి చివరన నీటి తొట్టీలు ఈ నీటి తొట్టిల వలన ఆవులు గేదెలేకే కాకుండా గొర్రెలు మేకల ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు....

# ఆర్టీసీ .... ఇదీ సబబేనా

### పరకాల హన్మకొండ కు దూరం చార్జీయా ?
### పెంచిన ధరతో ప్రయాణికుల గొడవ

(పరకాల ప్రభాత వార్త)

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ పరకాల నుంచి హన్మకొండ రూటులో గురువారం నాటి నుంచి రూ.50 ఉన్న చార్జీనీ రూ.60కు పెంచింది. అనూహ్యంగా పెంచిన ధరతో ప్రయాణికులు ఖంగుతిని బస్సు లో కండక్టర్ తో గొడవకు దిగుతున్నారు. కేవలం పరకాల నుంచి హన్మకొండ కు ప్రయాణించే ప్రయాణికులకు షాక్ గా పరిణమించింది. పరకాల నుంచి హన్మకొండ కు రూ.60 వసూలు చేస్తున్నారు. పరకాల నుంచి హన్మకొండ కు నడిచే అన్ని బస్సులకు ఈ చార్జి వసూలు చేస్తున్నారు. ఎక్స్ ప్రెస్ ఆపే స్టేజీలైన మాందారి పేట నుంచి హన్మకొండ కు రూ.40 ఉండగా రూ.50 వసూలు చేస్తున్నారు. గూడెప్పాడు నుంచి రూ.30 ఉండగా రూ.40 వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎందుకంటే, హన్మకొండ కు వెళ్లాలంటే పెద్దమ్మ గడ్డ నుంచి కాకతీయ యూనివర్సిటీ క్రాస్ నుంచి నయీంనగర్, పబ్లిక్ గార్డెన్ గుండా హన్మకొండ బస్టాండ్ కు చేరుకోవాల్సి వస్తుందని అంటున్నారు. వరంగల్ లోని ములుగు రోడ్డు క్రాస్ రోడ్డు నుంచి హన్మకొండ మధ్యలో అలంకార్ టాకీస్ సమీపంలో పెద్ద మోరి (నాలా) డ్రైనేజీ నిర్మాణాన్ని నెల రోజుల క్రితం ప్రారంభించారు. అది పూర్తి కావడానికి రహదారి సౌకర్యం నెలకొనడానికి మరో రెండు నెలలకు పైగా సమయం పట్టవచ్చునని ఆర్టీసీ వర్గాలు చెబుతున్నారు. వంతెన నిర్మాణం చేయబట్టి బైపాస్ మార్గం ద్వారా హన్మకొండ బస్టాండ్ కు చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రయాణికులు వాపోతున్నారు. బైపాస్ గుండా వెళ్లడం వల్ల మైలేజీ పెరిగినందున టికెట్ ధర పెంచడం అని వార్యమైందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. అయితే గతంలో రహదారులలో అంతరాయం ఏర్పడిన సందర్భాలు ఉన్నాయని, అప్పుడు బైపాస్ గుండా హన్మకొండ వరకు చేర వేసిన ఉదంతాలు ఉన్నాయని ప్రయాణికులు గొడవ పడుతున్నారు. ఇదంతా ప్రయాణికుల ను రెచ్చగొట్టడానికేనని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా పరకాల నుంచి హన్మకొండ కు రూ.50 చార్జి ఏ తీసుకోవాలని ప్రయాణికులు





తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
DEPOT:PARKAL
TN-C69591 20/03/25 09:24:54
PEDAMA EXPRESS
PARKAL
- HANAMKONDA
A:1 C:0
FARE :Rs 60.00
DRI-NO:653592 COND-NO:651877
HELP LINE 040 69440000
(NOT TRANSFERABLE)

## అంబేద్కర్ సంఘాం గ్రామశాఖ అధ్యక్షులుగా సందెల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నిక.

### హర్షం వ్యక్తం చేసిన.యువకులు..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం లోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన సంధేల.నరేష్ ను గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు జిల్లా నియోజకవర్గ మండల పరిధిలోని అంబేద్కర్ నాయకులు హాజరై ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని



ఏర్పాటు చేయగా అధ్యక్షునిగా సంధేల నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.. ఈ సందర్భంగా . సందెల నరేష్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమోళి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె థామస్ కు ప్రత్యేక అభినందనాలు తెలిపి అధ్యక్షులుగా ఎన్నికైన నరేష్ కు శాలువాతో సన్మానించిన రాష్ట్ర నాయకులు నియామక పత్రాన్ని అందించారు ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా అల్లెపు కుమార్, గొర్రె శ్రీకాంత్,.. ప్రధాన కార్యదర్శిగా అంబాల చరణ్, సహాయ కార్యదర్శి గా సాతూరి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కర్రె రాజేందర్, కోరే రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నమిండ్ల ప్రవీణ్, బొంకూరి రణధీర్, గద్దల రాజు, సందేల మధు, మిట్టపల్లి పవన్, కడారి సందీప్, గొర్రె కమలాకర్, గొర్రె రజినీకాంత్, గౌరవ సలహాదారులుగా కడారి రాజార్నా , కర్రె ఆయిల్ మల్లు, సభ్యులుగా మిట్టపల్లి దినేష్, మరియు తాడూరి కుమారస్వామి,మొదలగు వారు సభ్యులుగా ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి.

ప్రభాత వార్త ఎల్కతుర్తి

రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అద్యక్షులు అంబలా స్వామి అన్నారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలోనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తుందన్నారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి అన్నారు విద్య ఉద్యోగం రాజకీయాలలో



బీసీలకు 42 శాతము రిజర్వేషన్ల కల్పిస్తామని ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగినటువంటి బహిరంగ సభలో ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ బిల్లులు శాసనసభలో చట్టబద్ధంగా ఆమోదం తెలపడం శుభపరిణామం అని పేర్కొన్నారు 30 సంవత్సరాల మాదిగల చిరకాల కోరిక వర్గీకరణ సామాజికంగా శాస్త్రీయ పద్ధతిలో జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసి ఎవరి జనాభా ప్రకారం వారికి చెందాలనే ఉద్దేశంతో ఏ బి సి డి లుగా వర్గీకరించి శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు రాజీవ్ యువ వికాసం పథకాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగులు సకాలంలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బాధితులకు బియ్యం అందజేత

ప్రభాత వార్త ఎల్కతుర్తి

కొప్పూరు లో బాధిత కుటుంబానికి వసంత చారిటబుల్ ట్రస్ట్ బియ్యం అందజేశారు గురువారం రోజున ఇటీవల గంగిరెద్దుల కాలనీకి చెందిన గంట రాజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపు మహేందర్ చిటుకూరి అనిల్ తాళ్ల ప్రవీణ్ గద్ద ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు



## చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తు సమాచారం సేకరిండమే పోలీసుల లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై పోలీస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని



ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకజ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమాయాన్ని కేటాయించాలని,భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన మీ బాధ్యత మీపై వుందని. ముఖ్యంగా నీజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్థసారధి, రాజు, గురుస్వామి,శేకర్, సంజీవ్,చంద్రమోహన్,డి.ఏ.ఓ ఇషాక్‌తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గోన్నారు.

## నిట్ డైరెక్టర్ ను మర్యాదపూర్వకం కలిసిన సీపీ

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ కాజీపేట ఎన్.ఐ.టి డైరెక్టర్ బైద్యధర్ సుబుధి ని గురువారం నిట్ కళాశాల లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం దేశ, విదేశాల నుండి విద్యను అభ్యసించేందుకు ఇక్కడికి వచ్చే విద్యార్థుల కోసం కల్పిస్తున్న మోలిక సదుపాయల కల్పన, అలాగే ర్యాగింగ్ నియంత్రణకై కళాశాల పరంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలతో పాటు పోలీస్ పరంగా అందిస్తున్న సహకారంపై కూడా డైరెక్టర్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్.ఐ లవణ్ కుమార్ వున్నారు.



## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారి

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా నియమించబడిన



సన్ ప్రీత్ సింగ్ ను గురువారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారులు జయంతి తో పాటు సఖి సెంటర్ కౌన్సిలర్, కోఆర్డినేటర్ హైమావతి,కళ్యాణి వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకం కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

## పదవ తరగతి పరీక్షలు మార్చి 2025 సంబంధించి పలు సూచనలు

### హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి డి వాసంతి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చి 20 :*

ఈ విద్యా సంవత్సరము 2925 నకుగాను హనుమకొండ జిల్లా నుండి 318 పాఠశాలల నుండి 12010 మంది రెగ్యులర్ అభ్యర్థులు 6339 బాలురు మరియు 5671 బాలికలు మరియు 51 మంది ప్రైవేటు అభ్యర్థులు పరీక్షలకు హాజరగుచున్నారు. వీరికి సంబందించిన హాల్ టికెట్లను సంబందిత పాఠశాలలకు పంపడం జరిగిందని, ఏ పాఠశాల వారికైనా హాల్ టిక్కెట్ లు అందని ఎడల వాటిని www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు అగుటకు అనుమతించడం జరిగిందని తెలిపారు. పరీక్షా వ్రాయు అభ్యర్థులు చేయవలసిన మరియు చేయకూడని పనులు వంటి పలు సూచనలు చేశారు.అన్ని పరీక్షా కేంద్రాలకు సరిపడినన్ని 24 పేజీల బుక్లెట్ మరియు గ్రాఫ్ షీట్లను సంబధిత కేంద్రాలకు పంపడం జరిగిందని జిల్లాలో 04 ఫ్లైయింగ్ స్క్వాడ్స్,ప్రతీ పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ ని నియమించడం జరిగింది.ప్రతీ పరీక్షా కేంద్రంలో పోలీస్ శాఖ మరియు ఇతర శాఖలతో కలిపి (లోపల బయట) మూడంచెల భద్రత ఏర్పాటు చేయనైనది అన్నారు గిళీళిగిది వారిని పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఎట్టి ఆటంకాలు లేకుండా చేరుకొనుటకు అవసరమైనన్ని బస్సులను పపవలసిందిగా, అలాగే,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాలలో ఒక తివిలీ ను అవసరమైన మందులతో నియమించుటకై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను కోరామని తెలిపారు.అలాగే విద్యార్థుల సౌకర్యార్ధము జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెం.8309543630 సంప్రదించాలని సూచించారు

## ధర్నాకు తరలిన తాపీ మేస్త్రీలు

కొత్తగూడ మార్చి 20 ప్రభాతవార్త

తాపీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్ట రేట్ లో తలపెట్టిన ధర్నాకు కొత్తగూడ మండలం నుండి తాపీ కార్మికులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తమ్మిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళకి ఇతర నిర్మాణాల పని చేసే వారికి ఫ్రీగా ఇసుక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పోడగంటి యాకన్న ,కోశాధికారి బత్తుల గణేష్ , కార్యదర్శి సిరా రాజేందర్, ప్రధాన సలహాదారులు రామటంకి ప్రభాకర్, దేవల్ల చిన్న కొండయ్య ,దేవల్ల నరేందర్, బుక్య రవి,ఒంటిపులి శివ, బత్తుల సింగయ్య పాల్గొన్నారు.

